

# నవభూమి తెలంగాణ

అనుబంధం

03 నవంబర్,2024 ఆదివారం పేజీలు:13

www.epaper.navabhoomi.in


## అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే

# ప్రారంభించాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను గుర్తించాలి
- తాలు పేరుతో కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టీకరణ
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణపై కలెక్టర్లతో సమీక్ష





**సంగారెడ్డి బ్యూరో నవభూమి-** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ సూచనలు చేశారు.

ఈ సందర్భంగా, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని గుర్తు చేశారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు, క్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం ధాన్యంతో కలువకుండా చూడాలని, సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు రకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

కాగా, తాలు, తప్ప పేరుతొ రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలలో కోతలు అమలు చేయకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లను ముందస్తుగానే గుర్తించాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,అదనపుకలెక్టర్ మాధురి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివ కుమార్ , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్

# పనులు వేగవంతం చేయాలి



- భూసేకరణ కోసం ప్రత్యేక సర్వే టీంలు
- ఇప్పటి వరకు జరిపిన భూసేకరణ 6,234.91 ఎకరాలు
- ఇంకా సేకరించాల్సింది 993 ఎకరాలు
- ప్రాజెక్ట్ పూర్తి అయితే సాగులోకి 3.28 లక్షల కొత్త ఆయకట్టు
- 550 చెరువులకు సమృద్ధిగా నీరు
- అదనంగా 1.16 లక్షలకు సాగునీరు
- ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పై ప్రభుత్వం చేసిన వ్యయం 6,401.95 కోట్లు
- యుద్ధ ప్రాతిపదికన భూసేకరణకు నిర్ణయం
- సీతారామ లిఫ్ట్ నిర్మాణంపై జలసౌదలో సమీక్ష
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, నవభూమి ప్రతినిధి-** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహోబుబాద్ జిల్లాలో సాగు నీరు,త్రాగు నీటితో పాటు పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకుద్దేశించబడిన సీతారాం లిఫ్ట్ ప్రాజెక్టు ను వేగవంతంగా పూర్తి చేసేందుకు రూట్ మ్యాప్ రూపొందించాలని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు అవసరమైన భూసేకరణ కోసం ప్రత్యేక సర్వే టీం లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సీతారాం లిఫ్టు ప్రాజెక్ట్ నిర్మాణపు పనులపై శనివారం రోజున ఎర్రమంజిల్ కాలనీ లోని జలసౌదలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.అమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ యన్ సి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జులై 2025 లక్ష్యంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలి అన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అన్నారు. అందుకు గాను అవసరమైన భూసేకరణకు గాను ప్రత్యేకంగా సర్వే బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి గాను 6,234.91 ఎకరాల భూమికి సేకరించి నట్లు ఆయన వివరించారు.

## ముత్యాలమ్మ విగ్రహా ధ్వంసం కేసులో

# నిందితుడికి రిమాండ్

### మహారాష్ట్రకు చెందిన వ్యక్తి అరెస్ట్

**సికింద్రాబాద్-నవభూమిబ్యూరో**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయ ఘటనలో నిందితుడికి కోర్ట్ రిమాండ్ విధించింది.అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో మహారాష్ట్రకు చెందిన వ్యక్తిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా.. 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పోలీసులు నిందితుడిని చర్లపల్లి జైలుకు తరలించారు.వ్యక్తిత్వ వికాస తరగతుల కోసం మహారాష్ట్రలోని ఠాణె నుండి నిందితుడు హైదరాబాద్‌కు వచ్చాడు. సికింద్రాబా ద్‌లోని మెట్రోపొలిస్ హెూటల్ బస చేసి.. తెల్లవారు జామున సమీపంలోని కుమ్మరివాడలో గల ముత్యాలమ్మ ఆలయంలో ప్రవేశించి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. స్థానికులు అతన్ని పట్టుకొని కొట్టి, పోలీసులకు అప్పగిం చారు. కాగా తీవ్ర గాయలైన నిందితుడికి ఆసుపత్రిలో చికిత్స అందించి శుక్రవారం అరెస్ట్ చేశారు సిట్ పోలీసులు. నేడు కోర్టులో హాజరుపరచగా.. నిందితుడికి రిమాండ్ విధించింది.

## విజయవాడలో మహబూబాబాద్

# జర్నలిస్టుకు అవార్డు

**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** విజయవాడ లోని బాలోత్సవ భవన్ లో శుక్రవారం జరిగిన ఫోటో జర్నలిజం డే కార్యక్రమంలో ప్రకృతి విపత్తు విభాగంలో జి.శ్రీనివాసులు మెమోరియల్ అవార్డుకు ఎంపికైన మహబూబాబాద్ సాక్షి ఫోటో జర్నలిస్టు జిల్లెలమూడి మురళీమోహన్ కు మెడల్, ప్రశంసా పత్రం, నగదు పురస్కారాన్ని అందజేశారు. ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ కే.మన్మధరావు, అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్, మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు తదితరులు ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మురళీ మోహన్ కు అవార్డు రావడం పట్ల



మహబూబాబాద్ జిల్లాలోని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి బాధ్యతల స్వీకరణకు భారీగా తరలిరావాలి

## కాంగ్రెస్ యువ నాయకుడు కౌడ శ్రీనివాస్ గుప్తా



**కౌడిపల్లి (నవభూమి)** మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన చిలుముల సుహాసిని రెడ్డి ఈనెల 4న పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. చైర్ పర్సన్ గా నియమించి పది రోజులు దాటుతున్న అధికారికంగా బాధ్యతలు తీసుకోలేదు. ఈనెల4న మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బాధ్యతలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి కౌడిపల్లి మండలం తో పాటు నియోజకవర్గం నుంచి ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుడు కౌడ శ్రీనివాస్ గుప్తా కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఎంజేపీ మియాపూర్ విద్యార్థులు కృతజ్ఞతలు



**చేవెళ్ల-నవభూమిప్రతినిధి: నవంబర్ 01** మోహినాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థులు, ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,బీసీ వెల్ఫేర్ మినిస్టర్, పొన్నం ప్రభాకర్,ఎంజేపీ మియాపూర్ బాయ్స్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ కె,గీతాంజలి మరియు ఉపాధ్యాయులు మెస్ చార్జీలు పెంచినందుకు గాను ప్రభుత్వానికి మరియు సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్ కు కేక్ కట్ చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రిన్సిపాల్ గీతాంజలి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, ఆరోగ్యపరమైన,నాణ్యమైన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ జె, నరేష్, డిప్యూటీ వార్డెన్, నవాజ్, ఉపాధ్యాయులు, దేవులపల్లి రమేశ్, అనంతయ్య, జె,విజయ్, గోవింద్,శ్రవణ్,చక్రపాణి,రాజేందర్, మోహన్,అనురాధ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో క్రైస్తవుల సమాధుల పండుగ

**ఇల్లెందు టౌన్ నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు స్థానిక సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ దగ్గర్లోని సమాధుల వనంలో శనివారం నాడు ఈ లోకం విడిచి పరలోకానికి వెళ్లిన వారి వారికుటుంబ సభ్యుల బంధువులు సమాధులను అలంకరించి కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేయటం జరిపినారు. సాయంత్రం పట్నంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని గల సమాధుల వద్ద సి ఎస్ ఐ చర్చ్ ఆధ్వర్యంలో క్రైస్తవు ల సమాధులను విద్యుత్ దీపాలతో, కొవ్వొత్తులతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు, భక్తి గీతాలు ఆలపించారు. ఇల్లందు పట్నంలోనే పలువురు ప్రముఖులు హాజరై పరలోకానికి వెళ్లిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. సమాధులను వివిధ రకాల పూలతో అలంకరించి, కొవ్వొత్తులను వెలిగించి తీర్చిదిద్దారు. కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పా స్టే ట్ చైర్మన్ రెవరెండ్ జాన్ బాబురావు, శ్రీమతి రెవరెండ్ వీరామని అమ్మగారు, ఆధ్వర్యంలో పండుగ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంఘ , సభ్యులు, కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, స్త్రీలు అనేకమంది పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులను అమలు పరచాలి

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

- ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానీ వైనం
- వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి
- బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నగేష్ కు వినతి



**మెదక్ ప్రతినిధి నవభూమి-** రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షులు, గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ లు ఆరోపించారు. శనివారం బిజెపి మెదక్ జిల్లా కిసాన్ మోర్చాఆధ్వర్యం లో జాయింట్ కలెక్టర్ నగేష్ కు వరి కొనుగోలు సెంటర్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని అదేవిధంగా తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని మెమోరండం సమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు, గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ లు మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని రైతులు యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేయాలని మద్దతు ధర ప్రతి సంవత్సరం పెంచడం తో పాటు కొనుగోలు సెంటర్లకు సంబంధించి సౌకర్యాలు, వసతులు కేంద్ర ప్రభుత్వం సంకుర్చుతున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాలో ఇంతవరకు ఏ ఒక్క సెంటర్ లో కూడా ఒక్క కిలో వడ్ల గింజలు కూడా కొనుగోలు చేయలేదని బ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశినాథ్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, బీజేవైఎం నిజాంపేట మండల ప్రధాన కార్యదర్శి అభిషేక్ రెడ్డి, కిసాన్ మోర్చ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణనతోనే బీసీలకు సమన్యాయం

- ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను ఉపయోగం
- డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**మెదక్ ప్రతినిధి నవభూమి-** రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, ఉద్యోగ రంగాలలో సముచిత స్థానం కల్పించాలనే కృత నిశ్చయంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు కుల గణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని డీసీసీ అధ్యక్షులు ఆంజనే యులు గౌడ్ పేర్కొన్నారు. శనివారంమెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సమగ్ర కుల గణన స్థితిగతులను ఉద్దేశించి మెదక్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నిర్వహించగా ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్యేలే మైనంపల్లి రోహిత్ రావు, నర్సాపూర్ నియోజ కవర్గ ఇంఛార్జి రాజి రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, ఉద్యోగ రంగాలలో సమున్నత స్థానం కల్పించాలనే కృత నిశ్చయంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు కుల గణన ను అత్యంతప్రతిష్టాత్మకంగా ప్రారంభించారన్నారు.రాహుల్ గాంధీ గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కులగణను చేపడతామని చెప్పిన వాగ్దానం లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాహుల్ గాంధీ ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేసి తీరుతామని ముందడుగు వేశారన్నారు. ఈ కులగనలతో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ నెల లోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు. ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేం దుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సర్వేలో సమాచారం సేకరిస్తున్నవారు, సమాచారం తెలుపు తున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపీసీసీ అధికార ప్రతినిధి రామచందర్,రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, సుప్రభాత రావు, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, మెదక్ మున్సిపల్ చెర్మెన్ చంద్రపాల్, మహిపాల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గంగాధర్,మెదక్ ,నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడో వార్డులోని సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**కల్వకుర్తి,నవంబర్ 02,(నవభూమి న్యూస్ ప్రతినిధి:-** కల్వకుర్తి మున్సిపాలిటీ పట్టణంలోని ఏడవ వార్డు నందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిటీ.యు ఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా సీసీ రోడ్డు సీసీ డ్రైన్లు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ సహకారంతో మంజూరు చేయించిన నిధుల ద్వారా జరుగు సీ.సీ డ్రైన్ పనులను ఈరోజు బృంగి ఆనంద్ కుమార్, మరియు మున్సిపల్ చైర్మన్ సత్యం, కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు మొదలు పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి,చిన్న రామి రెడ్డి,శ్రీధర్ రెడ్డి చంద్రకాంత్ రెడ్డి, రాహుల్,దొడ్డి రవి,దున్న సురేష్,నవీన్,రియాజ్, సుబ్బు,పెద్దయ్య, రమాకాంత్ రెడ్డి, షమీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మోమిన్‌పేట నవంబర్ 2 నవభూమి(ప్రతినిధి–** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా మోమిన్ పేట మండల కాంగ్రెస్ నాయకులు ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శు భాకాంక్షలు తెలిపారు అదే విధంగా విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాబు ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, ఎంపీ అరుణమ్మలకు దీపావళి శుభాకాంక్షలు

### తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి, మరియు ఈటెల రాజేందర్ వారి స్వగృహం లో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, పసుల నర్సింహా యాదవ్, బల్వంత్ రెడ్డి, బోయ అశోక్, గడ్డమీది రాజు అత్తపూర్ మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి,మిద్దె గణేష్,అనేమోని కృష్ణ, కుమ్మరి మహేష్,తదితరులు ఉన్నారు.

## ఎస్టీఓకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వినతి

**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 2 :** కమ్యుటెడ్ వేల్యూ ఆఫ్ పెన్షన్ అమలు విషయంలో హైకోర్టుకు వెళ్ళి అనుకూల ఉత్తర్వులు పొందిన వారికి ట్రెజరీ అధికారులు మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం సత్తుపల్లిలో ఎస్టీఓ ఎల్లయ్యను కలిసి కోర్టు ఉత్తర్వుల అమలు కొరకు వినతి పత్రాన్ని అందచేసారు. ఉద్యోగ విరమణ తరువాత పొందిన కమ్యుటేషన్ మొత్తాన్ని ఇప్పటివరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెన్షనర్ రిటైరైన తరువాత 15 సంవత్సరాలు సమాన మొత్తాలలో ప్రభుత్వానికి తిరిగి చెల్లించే వారు. పెరిగిన వడ్డీ రెట్ల ప్రకారం పెన్షనర్లు తిరిగి అధిక మొత్తంలో చెల్లించ వలసి వస్తుండటంతో వారంతా హైకోర్టును ఆశ్రయించారు.

## సోమవారంలోపు ధాన్యం కొనుగోలు చేయకపోతే ధర్నాలు ,రాస్తారోకోలు

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి హెచ్చరిక



**మెదక్ ప్రతినిధి నవభూమి–** ఏదో కొబ్బరికాయలు కొడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాదని త్వరితగతిన అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకుని ధాన్యాన్ని తూకం వేసి కర్షకులను ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసోమవారం నుండి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తరపున అన్నదాతల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను నిండా ముంచిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిందని కాంగ్రెస్ పార్టీని నమ్మి రైతులు ఓట్లేస్తే ఆరు కాలం రైతులు కష్టపడి పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులకు చుక్కలు చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే కొనుగోలు కేంద్రాల ప్రారంభించి త్వరితగతిన ధాన్యం తూకం వేసి 72 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేశామని గుర్తు చేశారు. సన్న నరకానికి రూ. 500 బోనస్ ఇవ్వడం దేవుడెరుగు, అసలు ధాన్యమే కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టపారియన్ కవర్లు ఇవ్వకపోవడం ద్వారా ధాన్యం అకాల వర్షాలకు తడచి ముద్దయి మొలకలు వస్తున్నాయి. దీనివలన రైతులు క్వింటాళ్ల కొద్దీ ధాన్యంనష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు పెద్దపీట

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది
- సమగ్రమైన కులగణన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి నవభూమి–** బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేయనుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమగ్ర కులగణన సమావేశానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర కులగణనతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేస్తుందని పేర్కొన్నారు. అఖిలపక్షలు ప్రజా పాలనను చూసి ఓర్వలేక అనేక రకాలుగా బురదజల్లే ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల రాజేశ్, బొజ్జ పవన్, సుప్రభాత్ రావు, గంగా నరేందర్, రాజిరెడ్డి, శంకర్, శ్రీనివాస్ చౌదరి, పబ్బతి ప్రభాకర్ రెడ్డి, చంద్రపాల్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ఆవారి శేఖర్, సమీ, బొద్దుల రుక్మిణి క్రిష్ణ, విజయలక్ష్మి, గంగాధర్, బోయని అరుణ, పరుశురాం గౌడ్, రాంచందర్ గౌడ్, అశోక్, లక్కర్ల శ్రీనివాస్, శ్రీకాంత్,హఫీజోద్దీన్, మేకలరవి, గూడూరి అరవింద్ లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు కులాల వారీగా విడిపోకండి

- ఏకతాటిపై ఉంటేనే విజయం సాధిస్తాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మొదటి ప్రాధాన్యత
- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు



**మెదక్ ప్రతినిధి నవభూమి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రధాన్యత ఇవ్వనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కులగణన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు ముఖ్యఅతిథి గా విచ్చేసి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ బడుగు, బహీన వర్గాల అండగా ఉంటుందని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ బీసీ లకు ప్రాధాన్యత ఇస్తారని ఆయన అన్నారు. అదే విధంగా బీసీ లు కులాల వారీగా విడిపోవద్దని, అలా జరిగితే బీసీ ల ఎదుగుదల కుంటుపడే అవకాశం ఉంటుందని అన్నారు. బీసీ లు ఐక్యతతో ఉంటేనే బీసీ లకు అన్ని అవకాశాలు దక్కనున్నాయని ఆయన పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎన్నో గ్రామాల్లో సొంతగా బోర్లను వేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు.అధికారంలో లేకున్నా కూడా గ్రామాల్లో సర్పంచ్ లను, ఎంపీపీ లను, జడ్పిటీసీ లను గెలిపించు కున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాల విభజన జరిగింది కేవలం రాజకీయ లబ్ధికోసం మాత్రమే తప్ప అభివృద్ధి కోసం కాదు అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఏ గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో పథకాలను ఇవ్వలేదని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ఆలోచన అందరికీ అందే విధంగా పద్ధతి ప్రకారం చేస్తున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు ఇప్పటి వరకు అందరికీ అందలేదని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ప్రధాన మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నా కాలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో వున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి పెట్టిందన్నారు. బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు సుజాత,రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుప్రభాతరావు,గంగ నరేందర్,హఫీజోద్దీన్,తో పాటు తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటన



**వికారాబాద్ నవంబర్ 2 నవభూమి జిల్లా ప్రతినిధి–** కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్యభారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బీసీ కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమ సమీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహేందర్ రెడ్డి. హాజరైన డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి, తాండూర్, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ తరువాత దేశంలోనే తొలిసారిగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న కులగణన అణగారిన, వెనుకబడ్డ వర్గాల అభివృద్ధికి, రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం అందించేందుకు దోహదపడుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ రత్నారెడ్డి సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి ఎర్రవల్లి జాఫర్ నర్సింలు ముదిరాజ్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భీమారంలో వాహనాల నాకాబందీ నిర్వహించిన ఎస్సై కే శ్వేత





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి నవంబర్ 02 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పై అధికారుల సూచన మేరకు ఎస్సై కే.శ్వేత ఆకస్మికంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. మహారాష్ట్రలో ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలుబడింది. నవంబర్ 20 తేదీన పోలింగ్ ఉండగా, ఓట్ల లెక్కింపు 23వ తేదీన నిర్వహించనున్నారు. మహారాష్ట్రతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎక్కువ సరిహద్దు ప్రాంతాలను కలిగి ఉంది. కాగా ఈ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా భీమారంలోని బస్టాండ్ లో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం మరియు నగదు తరలింపు జరగకుండా వాహనాలను తనిఖీ చేశారు మరియు వాహన చోదకుల వద్ద వాహనాలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు.

# దోపిడి పీడన లేని సమ సమాజం కోసం పోరాడుదాం

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ






**మహబూబాబాద్ బ్యూరో నవభూమి–** దేశంలో దోపిడీ పీడన లేని సమ సమాజం కోసం తమ నిండు ప్రాణాలను ప్రజల కోసం ఇచ్చి నేల రాలిన అమరుల ఆశయ సాధనకై ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్, మండల వెంకన్నలు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ ల వారోత్సవం లో భాగంగా మహబూబాబాద్ శనివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సంద్రలగూడెం నుండి కంబాలపల్లి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభకు పార్టీ సబ్ డివిజన్ నాయకులు జంగిలి సోమనర్సన్న మాదారపు నాగరాజు అధ్యక్షతన సురేషన్న సైదులు సంస్మరణ బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ముఖ్య వక్తులుగా కే గోవర్ధన్, మండల వెంకన్నలు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అనేకమంది అమరు లైనారు. సురేష్ అన్న సైదులు మానుకోట ప్రాంతంలో దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ మానుకోట ప్రాంతంలో వందల ఎకరాల పోడు భూములను పేద ప్రజలకు కొట్టించి పంచారు. ప్రజలలో పార్టీ ఆదరణ చూసి ఓర్వలేక ఇక్కడి దొరలు కామ్రేడ్ సురేష్ అన్నను మానుకోట ప్రాంతంలో ఫాతిమా స్కూల్ దగ్గర అరెస్టు చేసే అవకాశం ఉన్న పట్టుకొని కాల్చి చంపారు ఇలా చాలా మందిని రాజ్యం బూటకపు ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపారు. నాటి నుండి నేటి వరకు పాలక పార్టీలు మారుతున్న వారి స్వభావం మాత్రం మారడం లేదు ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులైన అదాని అంబానీ లపైఉన్న ప్రేమ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశ సంపదనంతా వారికి ధారధత%శీ% చేస్తున్నారు బ్యాంకులలో వారి అప్పులను మారి టోరియం చేస్తున్నారు పేద ప్రజలు బ్యాంకులలో అప్పులు తీసుకుంటే వాటిని మాత్రం మాఫీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని అమలు చేయకపోగా రుణమాఫీని 50% మందికి మాఫీ చేసి రైతుల రుణాలు మాఫీ చేశామని చెప్పుకుంటూ మూసి పేరా లక్షల కోట్ల రూపాయలని కాజేయాలని చూస్తుందని విమర్శించారు వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అదే అమరులకు ఇచ్చే నిజమైన నివాలని వారు తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు గౌని ఐలయ్య, బండారు ఐలయ్యలు మాట్లాడుతూ అమరుల ఆశయ సాధనలో పునర అంకితమవుదామని దోపిడి పీడన లేని సమ సమాజ స్థాపన కోసం దున్నే వాడికే భూమి కావాలనె లక్ష్యంతో పీడిత రాజ్యం రావాలని కోరుకున్న అమరుల ఆశయాలను తుదకంట ముందుకు తీసుకు పోదామని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న ,సబ్ డివిజన్ కార్యదర్శులు గుజ్జు దేవేందర్, పాపయ్య జిల్లా , డివిజన్ నాయకులు బట్టు భిన్నమ్మ , తెలబోయిన లక్ష్మయ్య, బోనగిరి మధు,చైతన్య, అశోక్, మహేష్ , లింగంపల్లి లింగన్న, మధు, ఎండి జబ్బర్ ,కళ్ళ వెంకటరెడ్డి ,సత్యం, కుక్కమూడి యాకయ్య,విజయ్ ,సుస్మిత్ర, కల్పన, మునిత అనిత పద్మ తిరుపతి తదితరులతో పాటు 500 మంది ప్రజలు బహిరంగ సభలో పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

- దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలైన దళితుల బతుకులు మారలే
- ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల షెడ్యూల్ ప్రకటించాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్




**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం శనివారం నాడు సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ దళితుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి సరిగ్గా లేదని దళితుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడంలో విఫలం అవుతున్నారని అన్నారు దళితుల సామాజిక ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు ప్రధానమంత్రి మోడీ చెప్పే ఒకే దేశం ఒకే ఎన్నిక రాజ్యాంగ విరుద్ధమని అన్నారు రాజ్యాంగం రిజర్వేషన్ల రక్షణ లౌకిక ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిందని ప్రభుత్వం వచ్చి ఏడాది దగ్గరికి వస్తున్న హామీ హమలు మొదలు కాలేదని అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల ఆర్థిక అభివృద్ధికి ఉపాధి కల్పనకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు రాబోవు కాలంలో దళితుల సమగ్ర అభివృద్ధి కోసం సంఘం తరపున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ మల్లేశం రాజు జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాసు జిల్లా కమిటీ సభ్యులు దత్తు జయరాం ప్రవీణ్ మహేష్ నరేష్ మహేష్ నాయకులు నాగరాజు ఆనంద్ దశరథ్ రాజేష్ మహేష్ పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా

# శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో భారీ అన్న ప్రసాదం

**చర్ల నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాత చర్ల గ్రామంలో పురాతన ప్రసిద్ధి గాంచిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం కార్తీక మాసం సందర్భంగా దాతలచే అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విశిష్టత కలిగిన పెద్ద చెరువు దామరకు (గుర్రపు డెక్క ఆకు) లో అన్న ప్రసాదం భక్తులు స్వీకరించడం, దామరాకులు భుజించడం ద్వారా ఎంతో పుణ్యం కలుగుతుందని భక్తాంజనేయ స్వామి కమిటీ వారు తెలియజేశారు. ఎంతో పేరుగాంచిన పురాణ తన ఈ ఆలయానికి గొప్ప విశిష్టత ఉందని స్వయంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారు ఇక్కడ స్వయంభుగా వెలిసినారని సుమారు 160 సంవత్సరాల క్రితమే ఇక్కడ గడింకోట రాజు పూజలు అందించే వారిని ఇక్కడ స్థానిక భక్తులచే గుడి నిర్మాణం జరిగిందని, నిత్యం పూజలు అందుకుంటున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారు ఎంతోమంది భక్తుల కోరికలు తీర్చి కృప కటాక్షాలు మండల ప్రజలపై నిత్యం చూపుతూ భక్తులు శ్రీ భక్తాంజనేయ స్వామి దీవెనలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉన్నారని స్థానిక గుడి పూజారి మచ్చ వీర్రాజు స్వామి అన్నారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంషెడ్పూర్ తాజా మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్**



**వికారాబాద్ నవంబర్ 2 నవభూమి జిల్లా ప్రతినిధి-** భాజపా శాసన సభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంషెడ్పూర్ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ పేర్కొన్నారు. వచ్చే ఏడాది కల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ధింపేస్తారని అన్న మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంషెడ్పూర్ తాజా మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ భాజపా నాయకులకు ఇతర పార్టీల ప్రభుత్వాలను, ముఖ్యమంత్రులను దించడం తప్ప వేరే ధ్యాస లేదని అన్నారు. తెలంగాణా ప్రజలతో కాంగ్రెస్ పార్టీకి బలమైన అనుబంధం ఉందని మరో పది సంవత్సరాల పాటు తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుదని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డితెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురాకుండా భాజపా నాయకులు చౌక బారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ఎన్డీయే ప్రభుత్వం పడిపోతుందని జంషెడ్పూర్ తాజా మాజీ సర్పంచ్ మొహమ్మద్ నూరుద్దీన్ జోస్యం చెప్పారు.

# పాదయాత్ర స్వాములకు మధ్యాహ్న భిక్ష ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ సౌమ్య దంపతులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** నందిగామ మండలం అంతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అంజి యాదవ్ మిత్ర బృందానికి నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమలై పాదయాత్ర వెళుతున్న సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ ముదిరాజ్ – సౌమ్య దంపతులుతన క్యాంపు కార్యాలయం వద్ద అయ్యప్పస్వాములకు మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది.

# పశువులకు గర్భకోశ శిబిరం

**ములకలపల్లి నవంబర్ 2 నవభూమి:** ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతీ పరిధిలో నర్సాపురం గ్రామం లో శనివారం నాడు వైరా పశు గానాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 25 దూడలు,100 పశువులు తీసుకొని రాగ ములకలపల్లి మండల పశు వైద్యులు డాక్టర్ పి రామకృష్ణ వాటికి గర్భకోశ చికిత్సలు నిర్వహించదం జరిగింది. అనంతరం పాడి రైతులకు పశువులకు సంబంధించిన వ్యాధి నిరోధక మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రైతులకు జబ్బుల నివారణ పాడి పశువుల పెంపకంలో మెలుకువలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా సూపర్ వైజర్ చెన్నయ్య, గోపాల మిత్రలు రాజేందర్ ప్రసాద్ మడకం నరేష్, పాగి చిలకరావు, కీసరి రాముడు తేజావత్ సతీష్, జీవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 75 లక్షలతో స్థలం కొనుగోలు చేసి మూడు 3 కోట్ల రూపాయలతో

# పిఏసిఏస్ కార్యాలయం నిర్మాణం

- డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్



**వికారాబాద్ నవంబర్ 2 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ పట్టణంలో శివారెడ్డి పేట పిఏసిఏస్ కార్యాలయాన్ని అద్దె భవనంలో కొనసాగుతుండగా తన హయాంలో 75 లక్షలు సొంత నిధులు పెట్టి మూడు కోట్ల రూపాయలు వెచ్చించి తన సొంత నిధులతో అన్ని హంగులతో కూడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సొంత భవనం నిర్మాణం తన హయాంలోనే పూర్తి చేశానని డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ పేర్కొన్నారు శనివారం నవ భూమి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ పిఏసిఏస్ కార్యాలయానికి ఆదాయ వనరులు సమకూర్చి భవిష్యత్తు తరానికి లాభదాయకంగా 2బీ75 లక్షల ఆదాయం ప్రతి నెల వస్తుందని ఆయన అన్నారు సహకార సంఘం నిధుల నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా మొత్తం తన సొంత నిధులతో భవన నిర్మాణం పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాల కంటే ముందంజలో ఉంచామని ఆయన గర్వంగా చెప్పారు గత కెసిఆర్ ప్రభుత్వం సహకార సంఘాలకు సున్నం కూడా వేయలేని పరిస్థితి దాపురించిందని రాష్ట్రం మొత్తం 700 కోట్ల అప్పు చేసి పెట్టారని ఆయన ఆరోపించారు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా వంటి కార్యక్రమాలు చేపట్టి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్న ఘనత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రేవంత్ రెడ్డి వల్లే సాధ్యమవుతుందని ఆయన జోష్యం చెప్పారు

# భారతంలో ఆ కర్ణుడు, కలియుగంలో ఈ నవీనుడు

- స్నేహితునికై ఆ కర్ణుడు.... ప్రజలకై ఈ నవీనుడు
- చేతికి ఎముక లేదు దానానికి లెక్కలేదు
- అడిగిందే తడువు... పుణ్య దానాల్లో నవీనుడు
- సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి 2,22,222 రూపాయల విరాళం
- విరాళం అందించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కలియుగంలో ధర్మం నాలుగు పాదాల మీద నిలబడాలంటే ధర్మరక్షణకై దేవాలయాల నిర్మాణం కచ్చితంగా జరిగి తీరాల్సిన అవసరం ఉన్న సమయంలో హిందూ సమాజ భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. అలాగని దేవాలయ నిర్మాణం ఒకరితో జరిగే పని కాదు. కొంతమంది మహా దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉంటుంది. ప్రస్తుత తరుణంలో అటువంటి మహాదాతల్లో మన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముందు వరుసలో ఉంటాడనడం అతిశయోక్తి కాదు. మహాభారతంలో దానకర్ణునిగా పేరుగాంచిన ఆ కర్ణుని గుణగణాలు మనం చరిత్ర ద్వారా తెలుసుకోవడమే తప్పితే మనం చూసింది లేదు. కానీ ప్రస్తుతం మన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి చేస్తున్న దానాలకు అంతే లేదు, చేతికి ఎముకే లేదని ప్రజలు ఎంతో గొప్పగా చెప్పుకుంటూ ఉంటారు. ఇది మనం చూస్తున్న ప్రత్యక్ష నిదర్శనం. దానికి సాక్ష్యంగానే ఫరూక్ నగర్ మండల కడియాల కుంట గ్రామపంచాయతీ పరిధిలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ నూతన గుడి నిర్మాణానికి ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సునీత చందు నాయక్ ఆధ్వర్యంలో వారు అడిగిందే తడువుగా 2,22,222 రూపాయల విరాళం ఇచ్చారు. విరాళం ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కుటుంబం ఏడేడు తరాలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, అత్యున్నత పదవులలో కొనసాగుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తూ, ప్రజల క్షేమాభివృద్ధికి పోరాడే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కుటుంబానికి శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ తన ఆశీర్వచనాలు అందించాలని వారు ఆ భగవంతుని ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ, ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సునీత చందు నాయక్, డిప్యూటీ సర్పంచ్ రెడ్యానాయక్,మామిడి పల్లి ఎంపిటిసి కట్న మాదవి రవిందర్,కడియాల కుంట గ్రామపంచాయతీకి చెందిన సేవ్యనాయక్, మాజీ వార్డు సభ్యులు చందూలాల్, రమేష్, మరియు తావు సింగ్, రామచందర్, నరేందర్ పీర్యా, శంకర్, చట్ పట రవీందర్, మల్లేష్ నాయక్ తండావాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వామియే శరణమయ్యప్ప.. ఆధ్యాత్మిక

# భక్తి ఎంతటి కష్టాన్నయినా సునాయాసం చేస్తుంది

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నందిగామ అయ్యప్ప దేవాలయం నుండి శబరి పాదయాత్ర
- కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కార్తీకమాస ప్రవేశంతో అయ్యప్ప స్వామి భక్తులు పవిత్ర శబరిమలకు పాదయాత్రగా బయలుదేరుతున్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం నుండి కీర్తిశేషులు శ్రీ శ్రీ శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి, గిరీషన్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఇరుముడి కట్టుకొని శబరిమలైకు 5వ సారి పాదయాత్రకు బయలుదేరిన సింగల్ విండో డైరెక్టర్ అంజి యాదవ్ భక్తబృందం.. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. స్వాములను కలుసుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారికి పాదాభివందనం చేశారు.

ఆధ్యాత్మిక భక్తి ఎంతటి కష్టాన్నయినా సునాయాసం చేస్తుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. హిందూ పంచాంగం ప్రకారం, కార్తీక మాసం నుంచి మకర సంక్రాంతి వరకూ శబరిగిరుల్లో శివకేశవుల కుమారుడు శ్రీ మణికంఠుడిని అయ్యప్ప మాల ధరించి దర్శించుకుంటారు. 41 రోజుల పాటు కఠినమైన నియమ నిష్ఠలు, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప దీక్షను కొనసాగిస్తారు. దీక్షలో భాగంగా కటిక నేలమీద పడుకోవడం, 41 రోజుల పాటు చల్లని నీళ్లతో స్నానం, పాదరక్షలు వేసుకోకపోవడం, నల్లని దుస్తులను మాత్రమే ధరించడం, ఏక భుక్తం వంటి కఠిన నిబంధనలను పాటిస్తారు.


# రేపు కూడా, నిన్నటి లాగా, నేటిలాగా



రేపు కూడా ఉంటుందా? నిన్న బతుకమ్మకు పనికొచ్చిన నేను...........
రేపు పూజకు పనికిరాను . నిన్న ముద్దగా ముద్దొచ్చిన నేను ...........
రేపు మాలగా గుమ్మం వరకే ! ఐనా నా పిచ్చి గానీ .......
దేవుడే పూజకు పనికిరాదన్నప్పుడు తూనీగలతో రమించడం ఎందుకు?
సంతానం పెంచి అలంకారం గ ఉంచడం తప్పు!
కలువలు చంద్రుని కోసం, తామరలు సూర్యుని కోసం
మందారాలేమో శివునికంట, పారిజాతాలేమో కృష్ణునికంట
మాఘమాసపు మల్లెలేమో, మనువు కాడికంట!
ఆకుల్లాంటి మొగలిరేకులేమో రతి స్థానానికంట!
ఇక ఆమె చెప్పుకొని తిరుగుద్ది, నేను ఏడు మల్లెలెత్తు సుకుమారినని!
అతను చెప్పుకొని తిరుగుతాడు, నాది మల్లె మనసు అని!
మరిక నేనెందుకు.................
మనుషుల జడలోకిపనికిరాను, మెడలోకి పనికిరాను, చివరకు
నిన్ను ప్రేమిస్తున్నానని చెప్పి, చేతికివ్వడానికి పనికిరాను.
నెహ్రూ పెట్టినా గులాబీనే, చిత్రకారుడు గీసినా గులాబీనే
పెదాల పైనా గులాబీనే, పార్థివ దేహం పైనా గులాబీ నే.
ఇంక నా బ్రతుకెందుకు, ఉత్త అలంకారానికేనా.........
అని చింతించిన ముద్దబంతిని, లక్ష్మీ దేవి బుజ్జగించి...........
దర్వాజ గడపలను, దీపావళి దీపాలను,
సంక్రాంతి ముగ్గులను చూయించి పలికె
మూడు స్థానాలు లక్ష్మివే నని!
నన్ను నిత్యం పూజిస్తున్న పువ్వు నువ్వేనని.................
వెంటనే ముద్దబంతి పలికె, రేపు కూడా నాదే నని!!

**మృదుల, తెలుగు అధ్యాపకురాలు**

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నూతన నగర అధ్యక్షులుగా మధుసూదన్, నగర కార్యదర్శిగా నవీన్ నాయక్





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ షాద్ నగర్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మధుసూదన్ నవీన్ నాయక్ లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ అని విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటూ నిరంతరం విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేయాలని నిరంతరం దేశ సేవలో ఉంటూ మంచి స్థాయికి ఎదగాలని చదువుతోపాటు దేశ అభివృద్ధిలో ముందుండాలని తెలిపారు 1949 జులై 9న 5 మంది విద్యార్థులతో ఢిల్లీ యూనివర్సిటీలో ఏర్పడి ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా ఏబీవీపీ ఉందని దేశానికి ఆపద వస్తే మరో ఇండియాన్ ఆర్మీల బయటికి వచ్చి పనిచేయడానికి ఏబీవీపీ కార్యకర్తలు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఏబీవీపీ కార్యకర్తలకు ఎటువంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా పనిచేయాలని ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై అలాగే విద్యారంగ సమస్యలపై జరుగుతున్న అన్యాయాలపై అలుపెరుగని పోరాటం చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 2024 -2025 సంవత్సర నూతన షాద్ నగర్ నగర అధ్యక్షులుగా మధు సుధన్ ,నగర కార్యదర్శి గా నవీన్ నాయక్ నగర ఉపాధ్యక్షులు సాయి కుమార్,అక్షయ్, జగదీశ్,దీపక్ నగర సంయుక్త కార్యదర్శిలుగా విజయ్,సాయి కిరణ్,లోకేష్,నవీన్, %వాఖీణ% రాజేందర్ కన్వీనర్ గా , హాస్టల్స్,విష్ణు, కన్వీనర్ గా %ంటం% మహేందర్ కన్వీనర్ గా %=ఖవీ%, పవణ్ కన్వీనర్ గా ఖేల్ కన్వీనర్ గా , జశ్వంత్ మీడియా కన్వీనర్ గా,అనురాగ్. తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సాంస్కృతికి ప్రతిబింబం సదర్ సమ్మేళనం..!

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పుట్టల మహేష్ యాదవ్
- రాష్ట్ర పండువగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

STATE FUNCTIONS – Declaration of Sadar Sammelan as State Festival in the State of Telangana – Orders – Issued.

GENERAL ADMINISTRATION (POLL.B) DEPARTMENT

G.O.Rt.No.1459 Dated: 01.11.2024
Read the following:

1. From Sri. M. Anil Kumar Yadav, MP (RS), Representation Dt: Nil
2. G.O.Rt.No.317, Youth Advancement Tourism & Culture (CA) Dept., dt:30.10.2024

ORDER:

Government hereby declare that Sadar Sammelan be celebrated as a State Festival.

2. Accordingly, Commissioner, GHMC and all District Collectors (except Hyderabad District) are requested to celebrate Sadar Sammelan as State Festival every year.

3. The Youth Advancement Tourism and Culture Department shall take necessary further action accordingly.

4. The expenditure shall be incurred by the Youth Advancement Tourism and Culture Department from budget allotted to them for the said purpose.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Prl.Secretary to Govt., Youth Advancement Tourism and Culture Department, Telangana Secretariat, Hyderabad
The Commissioner, Greater Hyderabad Municipal Corporation, Hyderabad.
All the District Collectors in Telangana State.
The Director, Department of Language & Culture, Hyderabad.
The Commissioner, I & PR, Telangana State, Hyderabad
Copy to:
The Director General of Police, TG, Hyderabad.
The Secretary to Governor, Raj Bhavan, Hyderabad.
The P.S to Prl. Secretary to Hon'ble CM, TG, Hyderabad.
The P.S. to Hon'ble Minister, YAT&C Department
The P.S. to C.S / P.S to Prl. Secy (Poll.)/P.S to Jt. Secy (Proto.), Telangana Secretariat, Hyd.
SF / SC

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** యాదవులు సాంస్కృతిక ప్రతీకగా సదర్ ఉత్సవాలను జరుపుకుంటారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యాదవ సంఘం నేత పుట్టల మహేష్ యాదవ్ పేర్కొన్నారు. యాదవులు ప్రతి యేటా దీపావళి సందర్భంగా సదర్ సమ్మేళనం జరుపడం అనవాయితీ అని, యాదవులు మాత్రమే సదర్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించడం చాలా సంతోషమని వివరించారు. దీపావళి ముగిసిన రెండు రోజులకు ఈ ఉత్సవాలను జరుపుకుంటారని, దీన్ని దున్నపోతుల ఉత్సవం అని కూడా అంటారన్నారు. అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం సదర్ ఉత్సవం ప్రత్యేక విశేషమన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా సదర్ సెలబ్రేషన్స్ గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు నగర శివారులో మొత్తం 40 ప్రాంతాల్లో ఘనంగా జరగనున్నాయన్నారు. కోట్ల రూపాయల విలువ చేసే దున్నపోతులతో యాదవులు సదర్ విన్యాసాలు చేయిస్తున్నారని వివరించారు. గొల్లకొండ ప్రాంతాన్ని పాలించే యాదవుల రాణి కుతుబ్ షాహీ దండయాత్రలను ఐదు దున్నపోతుల సహాయంతో ఎదుర్కొని పోరాడి వీర మరణం పొందిందని, ఈ నేపథ్యంలోనే దున్నపోతుల వీరత్వానికి ప్రతీకగా సదరు ఉత్సవాలు జరుపుతున్నట్లు చరిత్ర తెలుపుతోందన్నారు. నవంబర్ 7 తేదీల్లో కూడా బాలనగర్ లో పెద్ద ఎత్తున సదర్ ఉత్సవాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని యాదవ సోదరులకు, అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు.

# ధర్మాన్ని గెలిపించింది 'కృష్ణార్జునులు'

- కృష్ణుడు పుట్టిన యాదవ జాతి గొప్పది
- ధర్మాన్ని రక్షించడానికి పుట్టిందే యాదవ జాతి..!
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఏకాభిప్రాయంతోనే ఐక్యమత్యం
- యాదవ సదర్ సమ్మేళనం పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నడికూడ యాదగిరి యాదవ్‌ని సన్మానించిన ఎమ్మెల్యే శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కురుక్షేత్ర యుద్ధంలో ధర్మాన్ని కృష్ణార్జునలు గెలిపించాలని అలాంటి గొప్ప యాదవ కుటుంబంలో నుంచి వచ్చిన యాదవ జాతి ఎంతో గొప్పదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నడికుడ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేత సదర్ పోస్టర్ విడుదల చేయించారు. ఈ కార్యక్రమానికి యాదవ సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. చెప్పిన మాటకు విశ్వాసానికి కట్టుబడిన వారు యాదవులని కొనియాడారు. యాదవులకు ఎల్లవేళలా అండగా నిలబడతానని డంగు శ్రీనివాస్ యాదవ్ లాంటి యువ నాయకులకు కార్పొరేషన్ లో మంచి పదవి వచ్చే విధంగా కూడా తాను కృషి చేస్తున్నట్లు చెప్పడం విశేషం. అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారికి రాజ్యసభ పదవి కూడా దక్కిందని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు యాదవుల పక్షమే ఉంటుందని అన్నారు. ఆనాడు ధర్మాన్ని శ్రీకృష్ణుడు, అర్జునుడు నిలబెట్టారని కర్ణుడు అధర్మం చెంతన నిలిచాడని చివరికి ధర్మమే జయించిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నేడు కూడా కొంతమంది అధర్మం చెంత ఉన్నారని వారికి కూడా ధర్మ పరాక్రమంతుల చేత ఓటమి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎల్లనమోని యాదయ్య యాదవ్, గున్న భీమయ్య యాదవ్, షాద్ నగర్ తాలూకా సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నడికూడ యాదగిరి యాదవ్,షాబాద్ మల్లేష్ యాదవ్, ద%శీ%గు శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, ప్రభుత్వ ఏజిపి అంజయ్య యాదవ్, జంగ నరసింహులు యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, ఎల్లనమోని గిరి యాదవ్, నక్క బాల్ రాజ్ యాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, దొంద్ర ప్రవీణ్ యాదవ్, నడికూడ నర్సింలు యాదవ్,శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్,బాలమోని మల్లేష్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, పోచమోని రమేష్ యాదవ్, రవి యాదవ్, మాధవులు యాదవ్, పయ్యావుల కిషోర్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, నడికూడ రాజు యాదవ్, మురళి యాదవ్,సంతోష్ యాదవ్, రేణుకేష్ యాదవ్, నడికుడ అశోక్ యాదవ్, వట్టెల లింగం యాదవ్, అనిల్ యాదవ్, పూడూరు రాజు యాదవ్ చిన్నయ్యగారి వెంకటేశ్ యాదవ్, పరశురాములు యాదవ్, చీపిరి రాజు యాదవ్, చందు యాదవ్, చంద్రయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 2 :** తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు,అమ్మవార్లు శని వారం ముత్యాల కవచ అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు తెల్లవారు జామున నుండి సుప్రభాత సేవతోపూజలుప్రారంభించి పంచామృతాలతో సర్వంగాభిషేకం,సహస్ర నామార్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.కార్తీక మాసం శనివారం కావడంతో వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. శివాలయంలో కార్తీకమాస పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు శివాలయం ఎదుట దీపాలను వెలిగించారు. మహిళా భక్తులు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఉచిత అన్న దానం నిర్వహించారు. స్వామి వారిని,అలివేలు మంగా,పద్మావతి అమ్మ వార్లను పల్లకి సేవతో నిత్యకళ్యాణం వేదిక వద్దకు భక్తుల గోవింద నామస్మరణల మధ్య తీసుకుని వచ్చి అర్చకులు కురవి సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.తెలంగాణ ప్రాంతాల నుండి ఆలయానికి రావడానికి బస్సు సౌకర్యాలు పెంచాలని భక్తులు కోరుతున్నారు.ఖమ్మం, మధిర డిపోల నుండి ఆలయానికి శనివారం బస్సులు నడపాలని భక్తులు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో జగన్మోహన రావు,సూపర్నెంట్ కె విజయ కుమారి,వేద పండితులు విజయ్ కృష్ణ, అనంత శయనాచార్యులు, అర్చకులుమురళీ మోహన శర్మ,రాజీవ్ శర్మ,సుదర్శన శాస్త్రి,వెంకటరమణ,రఘు రామకృష్ణ శాస్త్రి,చక్రధర్, రామకృష్ణ శాస్త్రి,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవాని బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు



**గండీడ్-నవభూమి ప్రతినిధి-** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో 3 తరగతి విద్యార్థిని శ్రీవాని బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. తర్వాత తోటి విద్యార్థులకు చాక్లెట్స్ ఇచ్చిన శ్రీవాని

## ఏసీబీ వలలో ఇద్దరు అవినీతి అధికారులు

### 12 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ చిక్కిన జైన్నూర్ తహసీల్దార్, కార్యదర్శి



**కొమురం భీం ఆసిఫాబాద్ నవభూమి ప్రతినిధి-** జిల్లాలో ఇద్దరు అవినీతి అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. జైనూర్ తహసీల్దార్ తిరుపతి, పోచ్చంలొద్ది గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ సీసీ రోడ్డు కాంట్రాక్టర్ వద్ద నుంచి 12 వేలు లంచం తీసుకుంటుండగా శనివారం సాయంత్రం 4గంటలకు ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సీసీ రోడ్డు పనులకు సంబంధించి రూ.9.10 లక్షల చెక్కు ఇవ్వడానికి ప్రత్యేక అధికారి తహసీల్దార్ తిరుపతి, కార్యదర్శి శంకర్ కాంట్రాక్టర్ శుభోద్ నుంచి 12 వేలు డిమాండ్ చేశారు. అతను ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వగా ఏసిబి డీఎస్పీ రమణమూర్తి. సీఐ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో దాడి చేసి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరిని అరెస్టు చేసి కరీంనగర్ కోర్టులో హాజరుపర్చినట్లు ఏసీబీ డీఎస్పీ పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత

**ఊరుకొండ, నవంబర్ 02, (నవభూమిన్యూస్):-** ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన బురాన్ బీ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్ఆర్)మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/- అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ నాయకులు అశు, కప్పేర చంద్రయ్య, అశోక్, జహీర్, చుక్కపురం అంజయ్య గౌడ్, చాంద్ పాషా, మ్యాకల శ్రీనివాసులు, మాసుం, మహబూబ్ అలీ, సద్దాంలి తదితరులు పాల్గొన్నారు.



### ఖజానాలో కాసుల వర్షం కురిపిస్తాం -

# విద్యార్థులకు న్యాయం చేస్తాం

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్
- షాద్‌నగర్ సాంఘిక సంక్షేమ కళాశాలలో స్వీట్లు పంపిణీ
- ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఖజానాలో కాసుల వర్షం కురిసేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుంది.. గ్యారంటీల అమలు ఒకవైపు, సంక్షేమ, అభివృద్ధి మరోవైపుగా పరుగులు పెట్టిస్తున్నారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచారని తెలంగాణ సర్కార్ విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పిందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్ కొనియాడారు. ప్రభుత్వం పెంచిన కాస్మోటిక్ చార్జీల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి హర్షాతిరేకాలు ప్రకటించారు.

అనంతరం అందె మోహన్ మాట్లాడుతూ.. సంక్షేమ వసతి గృహాల్లో స్టూడెంట్లకు ప్రభుత్వం ఇచ్చే డైట్, కాస్మొటిక్ ఛార్జీలను భారీగా ప్రభుత్వం పెంచిందని రాష్ట్రంలోని అన్ని గురుకులాలు, శాఖలకు చెందిన అనుబంధ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు పెంచుతూ రేవంత్ రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసిందనీ ఆనందం వ్యక్తం చేశారు. 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ప్రస్తుతం రూ.950గా ఉన్న డైట్ ఛార్జీలను రూ.1330కి పెంచారు. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు డైట్ ఛార్జీలను రూ.1,500 నుంచి రూ.2,100కు పెంచారు. దీంతో పాటు 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మోటిక్ ఛార్జీలను రూ.175కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. 8 నుంచి 10వ తరగతి వరకు కాస్మోటిక్ ఛార్జీలలను రూ.75 నుంచి రూ.275కి పెంచారు. తెలంగాణలోని సంక్షేమ హాస్టళ్లలో 7,65,700 మంది విద్యార్థులు ఉన్నారని ఆయన వివరించారు. ఏడాది కిందట ప్రజాప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజానా ఒట్టిపోయి ఉందనీ ఇంకా చెప్పాలంటే ఖజనా లోటు రూ. 3 వేల కోట్లకు పైమాటేనని, ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ప్రజలపై ఎక్కడా భారం వేయకుండా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2008లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డైట్ ఛార్జీలను పెంచిందని ఇన్నేళ్ల తరువాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే విద్యార్థులకు డైట్ ఛార్జీలను పెంచిందన్నారు. రాష్ట్రంలోని 7,65,705 విద్యార్థులకు పెంచిన డైట్ ఛార్జీల వల్ల లబ్ధి చేకూరనుందని పండుగ వేళ ఖజానాపై నెలకు రూ.300 కోట్లు భారం పడుతున్నా.. ఉద్యోగులకు 3.64 శాతం డీఏను ప్రభుత్వం ప్రకటించిందని, గత పాలకులు ఇష్టారీతిన చేసిన అప్పులకు అసలు %-% వడ్డీనీ చెల్లిస్తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ.. అత్యంత క్రమశిక్షణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నారని అందె మోహన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ఐ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

### చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి

# దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం
- గోశాలకు పశు దాణా అందజేసిన నవదుర్గ కంపెనీ మేనేజర్ బొలా రాం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ ఆవరణలోని శ్రీకృష్ణ గోశాలకు మోతీ ఘనపూర్ లోని నవదుర్గ కంపెనీ మేనేజర్ బొలా రాం 15 వేల విలువగల దానాను గోవులకు అందజేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, చెట్ల వెంకటేష్, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారదర్శకంగా సమగ్ర కుటుంబ సర్వే జరపాలి

**కారేపల్లి, నవభూమి, నవంబర్2:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన సమగ్ర కుటుంబ ఇంటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని వైరా నియోజవర్గ నోడల్ ఆఫీసర్ ఖమ్మం డీఎల్‌పీవో రాంబాబు, స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు లు అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై ఎన్యూమరేటర్లకు శిక్షణా సమావేశం శనివారం కారేపల్లి జూనియర్ కళాశాలలో జరిగింది. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ 2011 సంవత్సరం తర్వాత కుటుంబ సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కారేపల్లి మండలంలో సర్వే కోసం 150 మంది ఎన్యూమరేటర్లు, 15 మంది సూపర్‌వైజర్లు ను నియమించటం జరిగిందన్నారు. ఎన్యూమరేటర్లుగా జీపీ కార్యదర్శులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ల ఉంటారన్నారు. ఒకొక్క ఎన్యూమరెటర్‌కు 150 కుటుంబాలు కేటాయించామన్నారు

## వాంకిడిలో భారీ గంజాయి ట్యాంకర్ పట్టివేత





**కొమురం భీం ఆసిఫాబాద్ నవభూమి ప్రతినిధి-** ఆసిఫాబాద్ జిల్లాలో సినీ ఫక్కీలో తరలిస్తున్న గంజాయి పట్టుబడింది. రాజమండ్రి నుంచి మధ్యప్రదేశ్ కు తరలిస్తున్న సుమారు 290 కిలోల గంజాయిని గురువారం సాయంత్రం పోలీసులు పట్టుకున్నట్లు అసిఫాబాద్ ఎస్పీ డివి శ్రీనివాస్ రావు మీడియా సమావేశంలో తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతోన్న స్లగ్మర్లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, రాజమండ్రి నుండి వాంకిడి మీదుగా మధ్యప్రదేశ్ కు ట్యాంకర్ లో గంజాయి తరలిస్తున్నట్లు వాంకిడి పోలీసులకు సమాచారం రావడంతో అప్రమత్తమైన పోలీసులు వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే గంజాయి తరలిస్తున్న ట్యాంకర్ ను పట్టుకొని ట్యాంకర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. ట్యాంకర్ లో నుండి సుమారు 72 లక్షల విలువైన గంజాయి తో పాటు రెండు మొబైల్ ఫోన్లు,ఒక ట్యాంకర్ ను స్వాధీనం చేసుకున్నారు.

## రైతు రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 02,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** రైతులు ఎంతో కష్టపడి పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర అందే విధంగా వ్యాపారులు కృషి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గేటు సమీపంలో ఉన్న వెంకటేశ్వర జన్నింగు మిల్లును స్థానిక నాయకుల తో కలిసి శనివారం ఆయన సందర్శించారు.అక్కడ పత్తి కొనుగోలు పరిశీలించారు.తూకాలో ఎలాంటి మోసాలు జరగకుండా చూడాలని మిల్లు నిర్వాహకులు గోపిరెడ్డి రామిరెడ్డికి సూచించారు.

## కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

**కామేపల్లి, నవభూమి,నవంబర్ 2 :** కామేపల్లి మండలం పింజర మడుగు గ్రామంలో కామేపల్లి కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ ఎన్నమాల శ్యాంసుందర్, కోశాధికారి ఏ. ప్రనూష విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించి ముందుకు సాగాలని బావి జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక దశ నుండే మంచి అలవాట్లను కలిగి ఉండాలని కోరారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాతు నూరి దావీదు , నెల్లూరు కోటయ్య, కే. వర్ధన్, జి. మోషే, కే.విజయ్, వి. ప్రవీణ్, గోపి, పార్ధు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా కుదుటపడని విద్యార్థుల ఆరోగ్యం

- మళ్లీ ఒక్కొక్కరుగా ఆసుపత్రులకు తరలిస్తున్న వైనం
- వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 15మంది విద్యార్థులు.







**వాంకిడి-నవభూమి న్యూస్:** మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో ఫుడ్ పాయిజన్ గురైన విద్యార్థుల ఆరోగ్యం ఇంకా కుదిటపాడలేదు. బుధవారం రాత్రి భోజనానంతరం 30 మంది విద్యార్థులు ఒక్కసారిగా వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురికావడంతో సిబ్బంది వాంకిడి ఆస్పత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షల అనంతరం అందులో 27 మంది పిల్లల ఆరోగ్యం కుదిటపాడిందని హాస్టల్ కు తరలించారు. అందులో కొంతమంది విద్యార్థులకు మళ్లీ వాంతులు విరోచనా లు చేయడంతో ఒక్కొక్కరుగా చికిత్స కోసం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం నాలుగురిని మంచిర్యాల. మరో ఏడుగురు విద్యార్థులను కాగజ్ నగర్. ఆసిఫాబాద్ ప్రైవేటు ఆస్పత్రుల్లో చేర్పించారు. ఇంకో నలుగురు విద్యార్థులను వాంకిడి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. వైద్యసిబ్బంది హాస్టల్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.అంతకుముందు ఫుడ్ సేఫ్టీ అధికారులు. మిషన్ భగిరథ అధికారులు వచ్చి నీటి. ఆహార పదార్థాల శాంపిల్స్ తీసుకున్నారు. పిల్లలకు ఫుడ్ పాయిజన్ కు తాగునీరు కలుషితమై ఆహారమే కారణమని వైద్యులు తెలుపుతున్నారు.

**ఆశ్రమ పాఠశాలను సందర్శించి జిల్లా అదనపు కలెక్టర్...**

విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురైన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ సందర్శించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కు గల కారణాలు వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యానికి గురైన పిల్లలకు ఆయిల్ ఫుడ్ కాకుండా పండ్లరసాలు. పెరుగన్నం ఇవ్వాలని. వారి ఆరోగ్య విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హెచ్ఎం వార్డెన్లు ఆదేశించారు. కొంతమంది పిల్లల తల్లిదండ్రులు బయపడి విద్యార్థులకు హాస్టల్ నుంచి ఇంటికి తీసుకెళ్లారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- బస్తాకు 40 కిలోల కంటే ఎక్కువ తక్కువ వెయ్యొద్దు
- ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ
- సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి
- రైతులు ధాన్యం తూర్పార పట్టేలా చర్యలు చేపట్టాలి
- రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. పఠాన్ చెర్వు మండలం ,బచ్చు గూడ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శనివారం రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురితో కలిసి పరిశీలించారు. కొనుకోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులకు క్రమసంఖ్య ప్రకారం నమోదుచేసుకుని ద్వార తూకం వేయాలని కొనుకోలు కేంద్రాల ఇన్ ఛార్జ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్ లను ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు , ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటించేలా రైతులకు అవగాహన చేయాలన్నారు . ధాన్యం విక్రయించిన రైతులకు వివరాలు ట్యాబ్ లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా' అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారని వివరాలు కేంద్రం ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు . రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే సరిచేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఒక బస్తాకి 40 కేజీలకన్నా ఎక్కువ తూకం వేయవద్దని ఆదేశించారు .ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. మాయిశ్చర్ 17 లోపు వుండేలా చర్యలు తీసుకోవాలని , తాలు తప్ప, రాళ్ళూ,రప్పలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి కోత హార్వెస్టర్ ల వేగం (ఆర్పీఎం) 18 కన్నా ఎక్కువ వేగంతో వరి కోత పనులు నిర్వహించాలని రైతులకు సూచించారు .

అంతకు ముందు కలెక్టరేట్ సమావేశమందిరంలో వ్యవసాయశాఖ , పౌరసరఫరాలశాఖ, సహకార శాఖ ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జిల్లా లో కొనుకోలుకేంద్రాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు . కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు.అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివ కుమార్ , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ , పి డి. డి ఆర్ డి ఏ జ్యోతి, కేంద్రం నిర్వాహకులు ఉన్నారు

# జిల్లాలో షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా: అడిషనల్ ఎస్పీ రామేశ్వర్

## విద్యసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్‌తో నిరంతరం నిఘా



**నాగర్ కర్నూల్, నవంబర్ 02,(నవభూమి న్యూస్ ప్రతినిధి):-** మహిళలు, బాలికలు, విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712657676 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు.జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ అక్టోబర్ నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని,ఈ నెలలో వచ్చిన మొత్తం 11 పిర్యాదులు వచ్చినవి - వాటిలో కౌన్సిలింగ్:04, పెట్టి కేసెస్:01 ఎఫ్ఐఆర్:06 అవగాహన కార్యక్రమాలు:18 చేయడం జరిగింది.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ.జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,ప్రభుత్వ పాఠశాలల్లో,తెలంగాణ మోడల్ స్కూళ్లలో,రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారు అని అన్నారు.

# అనాధ మహిళా మృతదేహానికి దహన సంస్కారాలు చేసిన రఘు



**కురవి నవంబర్ 2 నవభూమి:** మండల కేంద్రంలోని ఓ అనాధ మహిళ అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులు ఎవరు లేకపోవడంతో ఆమె మృతదేహానికి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గందరబోయిన రఘు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ దహన సంస్కారాలకు స్థానిక ఏఎస్ఐ సదయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది నరసయ్య, టిఆర్ఎస్ యువ నాయకుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే. సత్యనారాయణ 5న ఖమ్మం కలెక్టరేట్ లో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ

**ఖమ్మం, కలెక్టరేట్, నవభూమి, నవంబర్ 2:** నవంబర్ 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మైనార్టీ మత గురువులు, మేధావులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, ఎన్జీవో ప్రతినిధులు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి కే. సత్య నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను ధృవీకరణ అఫిడవిట్ రూపంలో ఆరు సెట్లను ఇవ్వాల్సి ఉంటుందని, ఇతర వివరాల కొరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి కార్యాలయం (ఎస్ -30), జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

- దేవాలయ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి
- దేవాదాయ భూములు అన్యక్రాంతం కానీవ్వద్దు
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి నవంబర్02, (నవభూమిప్రతినిధి):-**దేవాదాయ భూములు అన్యక్రాంతం కాకుండా ప్రతి ఒక్కరు కాపాడాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి,పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్‌లు అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి కిలోమీటరు దూరంలో దక్షిణ బాగాన వెలిసిన 400ఎండ్ల చరిత్ర గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం మహోత్సవం శనివారం ఆలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి,పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ కుమార్,ఈఓ స్నేహలతలు హాజరయ్యారు.దేవాలయ నూతన పాలకమండలి చైర్మన్‌గా జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి,వైస్ చైర్మన్‌గా కాకి అమృత పాలకమండలి సభ్యులుగా ముక్తాల స్వామి గౌడ్,తిక్కల యాదయ్య,దానగల్ల వెంకటయ్య,దుర్గపురం జంగయ్య మరియు గౌరవ సభ్యులుగా అర్చకులు నరసింహ చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన పాలకమండలి సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..దేవాలయ అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కలిసిమెలిసి కృషి చేయాలని సూచించారు.దేవాదాయ భూములు ఎక్కడ కూడా అన్యక్రాంతం కాకుండా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా కాపాడుకోవాలన్నారు.దేవాలయల అభివృద్ధి మరియు పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందనీ తెలిపారు.రాంపూర్‌లో ప్రతి ఏటా జరిగే శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకల్పన చేయాలని నూతన పాలకమండలి సభ్యలకు సూచించారు.గతంలో మాదిరి కాకుండా దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.పదవి ఆకాంక్షతో కాకుండా దేవునికి సేవచేయాలనే దృక్పదంతో ఉండాలని కోరారు.ఆలయ పునర్నిర్మాణానికి ఎండోమెంటులో రూ.10 లక్షలు డిపాజిట్ చేసినట్లయితే రూ.50 లక్షలు మంజూరు చేయిస్తానని తెలిపారు.గ్రామంలో విద్యార్థుల సౌకర్యార్థం కోసం గ్రంథాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలందరి సహకారంతో ఆలయ అభివృద్ధి కొరకు పాటుపడతానని అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం కోసం కోనేరును పునర్నిర్మిస్తానని తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,ఈవో స్నేహలత,ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి,శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు హరిమోహన్ రెడ్డి,ఈఈ విజయ భాస్కర్ రెడ్డి,నాయకులు శ్రీనివాస చారి,మాజీ ఎంపిటిసి వెంకటయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు కాకి కృష్ణ,పయ్యావుల రమేష్ యాదవ్,నరసింహులు గౌడ్,సూదర్శన్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి,కాకి లక్ష్మయ్య,జంగారెడ్డి,మీసాల మహేష్,నరసింహ రెడ్డి,రంగారెడ్డి,తిక్కల శివ,వినోద్,వెంకటేష్,కాకి శివ,హరీష్ కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ పెద్దలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ సమావేశాలు





**గండేడ్-నవభూమిన్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ని సీఐటీయూ కార్యాలయం లో బిసి జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశా నికిముఖ్య అధితిగా వచ్చిన బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ దేశం లో రెండు శాతంకి మించి పేదలు లేని అగ్రకుల ప్రజలకు విద్యా ఉద్యోగాలలో సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కేటాయించి బీ బీసీల హక్కులను కాల రాసిందని సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏడవ గ్యారెంటీ సామాజిక న్యాయమని ప్రగల్భాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామినేటెడ్ పోస్టులతో పాటు గ్రూప్ వన్ ఉద్యోగాలలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగులను దగా చేయడానికి %+ూ చీూ%29 రద్దు చేయాలని తెలిపిన నిరుద్యోగులపై లాఠీ ఝు పించి నియంత పాలనకు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు . ఈనెల 6 తారీఖునుండి ప్రారంభించబోయే సమగ్ర కుటుంబ సర్వే నివేదిక తోపాటు రాష్ట్రంలోని అన్ని కులాల జనాభా లెక్కలను డిసెంబర్ మొదటి వారం నాటికి బహిరంగంగా ప్రకటించి, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగ సంస్థల తో పాటు. రాజకీయ,విద్య, ఉద్యోగ, ఉపాధి, పాలన రంగాలలో జనాభా దామాషా నిష్పత్తిన బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నికోరారు. లేని ఎనియెడల బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన నాయకులు వీరేష్ రజక, గౌ డుగు నరసింహులు, గోపాల్, సురభి విజయ్ కుమార్, గండీడ మండలం బల్సు బల్సూర్ గొండ బండారి వెంకటయ్య ముదిరాజ్ నరసింహులు, శ్రీనివాస్ యాదవ్, ఎడ్ల కురుమయ్య, లింగంపేట్ శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బీమ్ రాజ్,, రామస్వామి,మల్లెబోయినపల్లి గోపాల్, కావలి రాములు, శ్యామ్, మక్తల్ సునీల్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో

# కార్తీక మాస నిత్యాన్నదానం ప్రారంభం

**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 2 :** మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించ నున్న కార్తీక మాస నిత్య అన్నదాన కార్యక్రమాన్ని జమలాపురం గ్రామ వాస్తవ్యులు,ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులు శనివారం ప్రారంభించారు. జమలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అతి సమీపంలోని శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ద్వారా నిత్య అన్నదాన కార్యక్రమం కార్తీకమాసం నెల రోజులు అయ్యప్ప లకు,గోవింద స్వాములకు, భవానీలకు ప్రతిరోజు ఆలయానికి వచ్చే భక్తులకు తమవంతుగా ఏర్పాటు చేయనున్నట్లు కోటేశ్వరరావు దంపతులు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమా

## విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి: ఎంఈఓ ప్రసాదరావు

**అశ్వారావుపేట టౌన్ అక్టోబర్ 2 నవభూమి:** విద్యార్థుల కనీస సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ ప్రసాదరావు అన్నారు. శనివారం అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని అల్లూరి సీతారామరాజునగర్, బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.

ప్రార్ధన సమయానికే ఎ.ఎస్.ఆర్. నగర్ పాఠశాలకు చేరుకొని పాఠశాలలో ప్రార్ధన జరిగే తీరును పరిశీలించారు. అనంతరం బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన రికార్డులను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ వర్క్ బుక్స్ కరక్షన్ వెంటనే చేయాలని సిలబస్ కు అనుగుణంగా వర్క బుక్స్ ను పూర్తి చేయించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రతిరోజు గ్రంథాలయ పిరియడ్ నిర్వహించాలని గ్రంథాలయానికి కేటాయించిన గదులలోనే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

## మెస్ చార్జీల పెంపు పట్ల హర్షం

**గుండాల నవంబర్ 2 నవభూమి:** గురుకుల హాస్టల్ లో దాదాపు 40 శాతం మెస్ చార్జీల పెంపు గత ఏడు సంవత్సరాల నుండి విద్యార్థులు ఎదురుచూస్తున్న ఈ మెస్ చార్జీల పెంపు పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి

# ఎస్సీ వర్గీకరణ అమలుకు మరో పోరాటానికి సిద్ధం

■ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ





**జన్నారం,నవభూమి:-** ఎస్సీ వర్గీకరణ అమలుకు మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ శనివారం అన్నారు. మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ధర్మ యుద్ధ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ప్రభుత్వంపై యుద్ధం కొనసాగుతుందని అన్నారు. సుప్రీంకోర్టు సమర్థించిన వర్గీకరణను రాష్ట్రంలో తొలిసారి అమలు చేస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పుతున్నారని మాటలతో మభ్యపెడుతున్నారని ఆయన పై మండిపడ్డారు వర్గీకరణ పూర్తయ్య వరకు రాష్ట్రంలో నియామకాలు చేపట్టవద్దని అన్నారు. 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి సుప్రీం కోర్టు, అనుకూలంగా తీర్పునిచ్చిందని రాష్ట్రంలో వర్గీకరణ అమలుకు అవసరమైతే మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య, నిర్మల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొండకూరి ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి జంగం రవి,ప్రచార కార్యదర్శి ముల్కల్ల రమేష్, నాయకులు మామిడిపల్లి ఇందయ్యా, మంద చిన్నయ్య, డుమల్ల ఎల్లయ్య, రమేష్, మందరాజేష్,శ్రీపల్లి అంజన్న, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పేరుతో ఎస్సీలను విడదీయద్దు

- రాజ్యాధికారమే మన అంతిమ లక్ష్యం.
- కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలవర్గీకరణప్రయత్నాలు మానుకోవాలి.
- వర్గీకరణ వద్దు.. రాజ్యాధికారం ముద్దు...
- కలిసి రిజర్వేషన్ల పెంపు కోసం ఉద్యమిద్దాం.
- మాల మాదిగలను విడగొడుతున్న ప్రభుత్వాలకుఐక్యంగా బుద్ధి చెప్పాలి
- కురవి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దర్శించుకున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

**కురవి నవంబర్, 02 నవభూమి:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహాపాదయాత్ర లో శనివారం కురవికి చేరుకుంది...అయ్యగారి పల్లిలో ప్రారంభమైన పాదయాత్రలో రథసారధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కు మాల జర్నలిస్టులు బేతమల్ల సహదేవ్, గండమాల రోషయ్య,కొప్పుల శ్రీనివాస్, కమటం నాగేశ్వరరావు, కురవి మండల అధ్యక్షులు కామెండ్ల వీరన్న,జిల్లా నాయకులు కలగూర నాగరాజు, గ్రామ అధ్యక్షులు కామెండ్ల ఆనందం,బూర్గుల ఉపేందర్,బేత మల్ల నారాయణ లు మండల మాలలను కలుపుకొని ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు. అనంతరం మేళ తాళాలు డప్పు సప్పులతో పాదయాత్ర అయ్యగారి పెల్లి నుంచి కురవి ప్రధాన రోడ్డు గ్రామపంచాయతీ,నుండి తిరిగి అంబేద్కర్ సెంటర్ వరకు నినాదాలతో మహిళలు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిల్లి సుధాకర్ మాట్లాడుతూ...ఆగస్టు 1,2024 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం 6-1 మెజారిటీతో ఎస్సీ/ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన గైడలీనెస్ అంబేద్కర్ ఆశయాలపై ఒక గొడ్డలి పెట్టుగా మారింది అన్నారు.రాజ్యాంగ మౌళిక సూత్రాలను దెబ్బకొట్టేలా న్యాయవ్యవస్థలు కూడా రాజకీయ ప్రభావితం కావడం దురదృష్టకరం మనువాద వారసులు దళితుల్ని విభజించి వారిని రాజ్యాధికారం నుండి దూరం చేయడం వల్ల అగ్రకులాల ఆధిపత్యాన్ని కొనసాగించవచ్చుని,దళితుల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూసే కుట్రలకు తెరలేపారు.ఈ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువని ఒక అసంబద్ధ,అశాస్త్రీయమైన లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను,ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేస్తూ ఒక వర్గం పనికట్టుకొని సమాజాన్ని తప్పుదారి పట్టిస్తుంది వండిపడ్డారు.నిజానికి ఇప్పటి వరకు మాల అనుబంధ కులాల జనాభాను వదిలి కేవలం మాలల జనాభాను తక్కువగా చూపించి ప్రచారం విమర్శించారు.వాస్తవానికి నేతకాని, బ్యాగరి,మాలసాలే,మాలదాసరి,ఇతర అనుబంధ కులాల జనాభాను కలిపి చూస్తే మాలల జనాభా శాతం అధికంగా ఉంటుంది తెలిపారు.ఈ పరిస్తితుల్లో తెలంగాణలో మాలల జనాభా ఎంత? మాదిగల జనాభా ఎంత? వాటి ఉపకులాల,అనుభంద కులాల జనాభా ఎంత? వారి స్థితిగతులు ఏంటి ? అని జాతీయ మాల మహానాడు ప్రశ్నిస్తుంది అన్నారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుండి దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు,అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్స్, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు,గురుకుల సీట్లు ఎవరు ఎక్కువగా ఉపయోగించుకున్నారో శాస్త్రీయమైన ఆధారాలతో ప్రభుత్వం బయటపెట్టాలి,అప్పుడే ఎవరిని ఎవరు దోచుకున్నది భయటపడుతుంది.,మాలలు మమ్మల్ని దోచుకుంటున్నారు అణిచివేస్తున్నారు అని మొసలి కన్నీరు కార్చే కొందరు నాయకులు రాజ్యాంగం యొక్క గొప్పతనం అర్థం చేసుకోవాలి.రాజ్యాంగంలో అంటరాని కులాలనన్నిటిని కలిపి ఒకే సమూహంగా చూపుతూ సామాజిక వివక్షత కోణంలో ఆర్టికల్ 341లో అంబేద్కర్ రిజర్వేషన్లను పొందుపరిచారు.కానీ నేడు ఆర్థిక కోణాన్ని చూపుతూ మనువాదులంతా ఏకమై దళితులని విభజించాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.మాలలు చరిత్రలో యోధులుగా,రాజులుగా ఉన్నారే గాని దొంగలుగా లేరు.జ్ఞానం అనేది ఒకరి నుండి మరొకరు దొంగలించలేన్నారు.ఈ చారిత్రక సత్యాన్ని ప్రజాక్షేత్రంలో నిలపడానికి మరియు రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25న మొదటి విడతగా "మాలల మహా పాదయాత్ర" ను భద్రాచలం నుండి ప్రారంభించి నేటికి కురవి చేరుకున్నామన్నారు.ఈ పాదయాత్ర.16 జిల్లాలలో, 35 నియోజకవర్గాలలో, 1000 కిలోమీటర్లు 38 రోజుల పాటు మహనీయులు అంబేద్కర్, పూలే స్ఫూర్తితో పాదయాత్ర సాగుతూ,డిసెంబర్ 1 తేదీన హైదరాబాద్ కు చేరుకుంటుంది.,డిసెంబర్ 1 న హైదరాబాదులో ముగింపు సభను నిర్వహిస్తున్నాము తెపారు.ఈ మాలల మహా పాదయాత్రలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,మాలలు, మాల ఉద్యోగులు,మేధావులు,విద్యార్థి, యువత,కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.తదుపరి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్,జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బెజ్జం ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, బెజ్జం రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి చదల యకాంతం, నియోజకవర్గ ఇన్చార్జ్ కందుకూరి వెంకటాద్రి, బూర్గుల రమేష్, బొడ్డు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కలగూర నాగరాజు, కురవి మండల అధ్యక్షుడు కామెండ్ల వీరన్న, గ్రామ అధ్యక్షుడు కామెండ్ల ఆనందం, మండల కార్యదర్శి బూర్గుల ఉపేందర్,జిల్లా మాజీ కార్యదర్శి దెబ్బెటి శంకర్,జిల్లా కార్యవర్గ









సభ్యులు కలగూర నాగరాజు, మాల సీనియర్ నాయకులు దెబ్బటి నారాయణ,తెలంగాణ మాల జర్నలిస్టు ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్,జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్,కురవి మండల అధ్యక్షులు గండమాల రోషయ్య,మండల ప్రధాన కార్యదర్శి కమటం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండ మండల అభివృద్ధి కోసం ఎంపీ డికె అరుణను కలిసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**కల్వకుర్తి నవంబర్ 2 నవభూమి ప్రతినిధి:-** ఊర్కోడ మండల అభివృద్ధి కోసం ఎంపీ అరుణ కలిసి మండల కేంద్రము లో రోడ్డు డివైడర్ లేనందున తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా,మండల ప్రధాన రహదారికి 3 కిలో మీటర్ల డివైడర్ తో కూడిన పోర్ లైన్ ను ఏర్పాటు చెయ్యాలి అని ముచ్చర్లా జనార్దన్ రెడ్డి తో పాటు మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఎంపీ ని కోరడం జరిగింది.వెంటనే స్పందించి నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ నీ ఎస్టిమెంట్ కోసం పంపడం జరిగింది.అదే విధంగా పలు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను ఎంపి తో మాట్లాడటం జరిగింది.వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలను తొందరలో నే పరిష్కారం చేస్తానని ఎంపీ అరుణ చెప్పడం జరిగింది.విశ్వకర్మ స్కీమ్ అప్లై చేసుకున్న లబ్ధిరాలకు వెంటనే లబ్దిదారులకు అందేలా చూడాలి అని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ గారితో పోన్ లో మాట్లాడటం జరిగింది.రైతులు కరెంట్ ట్రాన్ఫర్ ల కోసం డి. డి.లు కట్టిన 6 నెలలు అవుతున్నా రైతులకు ఇంకా ట్రాన్స్ఫార్మర్లు అందలేదు అని కరెంట్ నాగర్ కర్నూలు జిల్లా ఏ.సి తో మాట్లాడి వెంటనే రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అందించాలి అని తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి పోరాడతానని తెలియజేశారు.

# జెత్వాన్ బుద్ద విహార్‌లో ఘనంగా దీప్ దాన్ ఉత్సవ్ కార్యక్రమం





**వాంకిడి-నవభూమి న్యూస్:** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వా న్ బుద్ద విహార్ లో గురువారం దీపావళి సందర్భంగా ఘనంగా దీప్ దాన్ ఉత్సచవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బుద్ద విహార్ ప్రాంగణం లో బుద్దడి ప్రతిమ ముందర వందలాది దీపాలను వెలిగించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతీయ బౌద్ద మహా సభ జిల్లా అధ్యక్షులు మహా ప్రబ్ అశోక్ మహుల్కార్ మాట్లాడుతూ అశ్విన్ పౌర్ణమి ముగిసి అమావాస్య రోజు తన స్వంత రాజ్యం కపిలవస్తు కు 18 సంవత్సరాల తరవాత తను బుద్ధుడిగా మారి తిరిగి అగమన చేశారని,ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కపిలవస్తు రాజ్యంలోని ప్రజలందరూ దీప కాంతులతో బుద్ధుడికి స్వాగతం పలికారని ,అందుకే దేశం లోని బౌద్దులందరు ఈ దినాన్ని ఘనంగా జరుపుకొంటారు పేర్గొన్నారు.అంతకు ముందు బుద్ధుడు,అంబేద్కర్,చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించి,బుద్ద వందన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్,బౌద్ద సంఘం అధ్యక్షులు విలాస్ కొబ్రాగడే,మహాత్మా రాజేంద్ర ప్రసాద్ ,భారతీయ బౌద్ద మహా సభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, ఉపా అధ్యక్షులు దుర్గం హంస రాజ్ ,సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు కొయ్యల మహేష్ , నాయకులు సందీప్, ప్రతాప్, అరుణ్ కుమార్, రోషన్,రమేష్,సంజీవ్, జైపాల్ ,విద్య సాగర్, రామబాయి మహిళ మండలి సభ్యులు కమల బాయి, మహిళలు పాల్గొన్నారు

# గంగమ్మ దేవతకు 56 తులాల వెండి గొలుసు బహుకరణ



**వీపనగండ్ల నవంబర్ 3 నవభూమి-** వీపనగండ్ల గంగమ్మ దేవతకు గ్రామ పెద్దలు వెండితో తయారు చేయించిన పెద్ద గొలుసును బహుకరించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని గంగమ్మ దేవతకు గ్రామంలోని పెద్దలు 56 తులాల తో వెండితో పెద్ద గొలుసును తయారు చేయించి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంచారు. పండుగ సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామ రైతు కమిటీ, అమ్మవారి కోసం తయారు చేయించిన పెద్ద గొలుసును గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి గ్రామ పెద్దల సమక్షంలో ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముంత కృష్ణయ్య, నాయకులు ఎత్తం కృష్ణయ్య, ముంత మల్లయ్య, రవీందర్ రెడ్డి, ఎత్తం బాలస్వామి, గ్రామ కోశాధికారి ఆవుల నారాయణ, గ్రామ ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య, నక్క నరసింహ, వీరబాబు, ఉపాధ్యక్షులు నరసింహ,





కార్యదర్శి మహేష్, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం

- ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై ఈ నెల 06 నుండి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేశామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత కాల వ్యవధి లోపు ఇళ్ల జాబితా (హౌజ్ లిస్టింగ్) రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసి ఎన్యుమరేషన్ బ్లాక్ లను పక్కాగా గుర్తించాలన్నారు. తదనుగుణంగా పూర్తిస్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేలో



భాగస్వాములు చేయాలని, ఏకకాలంలో సర్వే, డేటా ఎంట్రీ సమాంతరంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ఏ ఒక్క నివాస గృహం సైతం తప్పిపోకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

సర్వే సందర్భంగా సేకరించిన ఆయా కుటుంబాల స్థితిగతులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నిక్షిప్తం చేసేలా సరిపడా సంఖ్యలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించామని, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాల్లో పక్కాగా సర్వే నిర్వహించేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారుల తో మాట్లాడారు. ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావులేకుండా ఎన్యూమరేటర్లు పక్కాగా సర్వే నిర్వహిస్తూ, ఆయా కుటుంబాలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సూపర్వైజర్లు సర్వే తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను నిశితంగా పరిశీలించాలని, తప్పులు లేకుండా ఆన్లైన్లో వాటిని నమోదు చేయించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురంలో అర్బన్ పార్క్ కోసం స్థలం పరిశీలన

**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 2 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో టూరిజం డవలెప్మెంట్,అర్బన్ పార్క్ కొరకు అటవి భూములను డిఎఫ్ఓ సిద్ధార్ద్ విక్రమ్ సింగ్ ఫారెస్ట్ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెవిన్యూ భూములు కూడా అటవీ భూములలో కలిసి ఉన్నాయని సర్వే నిర్వహించి అటవీ భూములకు సరిహద్దు నిర్ణయిస్తామన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో షుమారు 5 కోట్ల రూపాయలతో జమలాపురం గ్రామంలో పర్యాటక ప్రాంతం అభివృద్ధికి రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటక అబివృద్ధితో ఈ ప్రాంతం రూపురేఖలు మారతాయని,ఉద్యోగ, వ్యాపార ఉపాధి పెరుగుతుందని తెలిపారు. జమలాపురం గ్రామ సరిహద్దులు,ప్రజల నాగరికత,పర్యాటక అభివృద్ధి ఆవశ్యకత, జమలాపురం ఆలయ చరిత్ర తదితర అంశాలను, గతంలో తన విజ్ఞప్తి మేరకు రెవెన్యూ,ఫారెస్ట్ శాఖల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహించారని ఇప్పటివరకు దాని తాలూకా సర్వే రిపోర్ట్ అందించలేదని ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు ఆయనకు వివరించారు.జమలా పురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 9లో



గతంలో 13 మంది ఎస్సీ,ఎస్టీ నిరుపేదలకు ప్రభుత్వం భూముల్ని పంచిందని,ఆ పేదల వద్ద భూమిని తీసుకుంటే మరల వేరేచోట వారికి భూమిని కేటాయించాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డివో మంజుల,ఎఫ్ఆర్వో బి శ్రీనివాసరెడ్డి భీమవరం సెక్షన్ యు సురేష్, బుచ్చిరెడ్డిపాలెం బీట్ బి నాగేశ్వరరావు,అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కుల గణనతోనే ప్రతి ఒక్కరికి న్యాయం:ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణ రెడ్డి



**కల్వకుర్తి,నవంబర్ 02,(నవభూమి ప్రతినిధి):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన సర్వేతోనే ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నాడు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,రాహుల్ గాంధీ గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపడుతానని చెప్పిన వాగ్దానం లో భాగంగా తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కుల గణన రాహుల్ గాంధీ ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేసి తీరుతామని ముందడుగు వేశామన్నారు. ఈ కుల గణన లతో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ 6 నుంచి 30 లోపు పూర్తి చేయాలని సంకల్పంతో ఉందన్నారు. సర్వేలో భాగంగా 75 ప్రశ్నలు అడుగుతారని కుటుంబ సభ్యుల పేర్లు, మతం, కులం ,వయసు, మాతృభాష, రేషన్ కార్డు, నెంబర్ ఆధార్ కార్డు నెంబర్, వృత్తి, ఉద్యోగ, ఆదాయం భూములు ఇల్లు లోన్లు, గురించి ఇన్ఫర్మేషన్ అడుగుతారని తెలియజేశారు ఎలాంటి డాక్యుమెంట్స్ ఫొటోలు తీసుకోరని సర్వే టైంలో కుటుంబ యజమాని ఒకరు ఉంటే సరిపోతుంది అని తెలియజేశారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ఫుట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు,వివిధ మండల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూలురుపాడులో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన పోలీస్, ప్రెస్ జట్లు

**విజేత గా నిలిచిన పోలీస్ జట్టు,మంచి ప్రతిభ కనబరిచిన యస్ ఐ రాణా ప్రతాప్**

**స్నేహ పూర్వక వాతావరణంలో ఉత్సాహంగా పాల్గొన్న మీడియా ప్రతినిధులు,పోలీసులు**

**జూలురుపాడు,నవంబర్ 02(నవభూమి ప్రతినిధి)** క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను చేకూర్చే మంచి ఔషధమని క్రీడల ద్వారా స్నేహము,ఆరోగ్యం లభిస్తుందని పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని విద్యార్థి దశ లో క్రీడలు ఒక భాగం కావాలని యస్ ఐ బానోత్ రాణా ప్రతాప్ పిలుపు ఇచ్చారు.

కొత్తగూడెం డి ఎస్ పి షేక్ అబ్దుల్ రెహమాన్ సూచనల మేరకు శనివారం మండల కేంద్రంలో పోలీసులు,పాత్రికేయుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది.ఇరు జట్లు ఉత్సాహపూరిత వాతావరణం లో పాల్గొని ఆడారు.పోలీస్ జట్టు విజేత గా నిలిచింది.స్వతహాగా క్రీడా కారుడైన యస్ ఐ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫోర్లు,సిక్సర్ ల తో 50 పరుగులు సాధించి జట్టును గెలుపు బాటలో విజయ తీరాలకు చేర్చారు. ఏ యస్ ఐ బోయనపల్లి తిరుపతి రావు 60 ఏళ్ల వయసు లో యువకులను ఉత్సాహపరుస్తూ క్రీడలో పాల్గొన్నారు.పోలీస్ సిబ్బంది వెంకట్,కృష్ణ,కోటేశ్వర రావు,రామకృష్ణ,ఇంటిలిజెన్స్ మురళి, కుటుంబరావు,వేణు తదితరులు పాల్గొన్నారు. మీడియా ప్రతినిధుల జట్టుకు కెప్టెన్ గా మాదినేని సతీష్ వ్యవహరించారు. ప్రెస్ జట్టు ప్రతిభ కనబరిచి మంచి పోటినిచ్చింది. పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం బహుమతి ప్రధానం చేశారు.పాల్గొన్న క్రీడాకారులకు యస్ ఐ కృతజ్ఞతలు తెలిపారు.

# చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన: ఎస్సై రంజిత్ రెడ్డి

- సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్





**కౌడిపల్లి (నవభూమి):-** విద్యార్థులను ప్రజలను చైతన్యవంతం చేసినప్పుడే మూఢనమ్మకాలను నిర్మూలించవచ్చని ఎస్సై రంజిత్ రెడ్డి, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కౌడిపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సై రంజిత్ రెడ్డి ,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిబాబు, ఏటీపీ బాబు, డిప్యూటీ వార్డెన్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనకు అందరు సహకరించాలి

- జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు
- కుల గణనతోనే సామాజిక అసమానతలు తొలగింపు సాధ్యం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా డిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కుల గణన సన్నాహక సమావేశం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు చేసేందుకు సర్వే చేయనున్నట్లు రంగారెడ్డి డిసిసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సర్వే ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన అమలు చేస్తోందన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...ఎన్నో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు మారినా కానీ వెనుకబడిన తరగతుల ప్రజల స్థితిగతులు మాత్రం మారలేదు అని పేర్కొన్నారు. జోడో యాత్రలో భాగంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశంలో ఉన్న ప్రజల యొక్క అవసరాలను,వారి కష్టాలను తెలుసుకొని సములన మార్పుకు కృషి చేస్తున్నారు అని తెలిపారు.అందులో భాగంగా తెలంగాణ లో కుల గణన చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు, %ఖీఖణ×ణజ% చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా, మండల స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు మాలదారులకు అన్నదానం ప్రారంభం





**మధిర, నవభూమి, నవంబర్ 2 :** మధిర పట్టణంలోని లడక్ బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసం ప్రారంభ సందర్భంగా తొలి రోజు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు సనుగుల విజయ శ్రీనివాస్ స్రవంతి దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేకంగా నివేదన ప్రదక్షణ నిర్వహించారు. అనంతరం మాలదారులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం ప్రారంభం నుండి మండల పూజలు ముగిసేంతవరకు మధిర పరిసర ప్రాంత అయ్యప్ప, భవాని, తదితర మాలదారులకు దాతలు సహకారంతో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ప్రతిరోజు అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. నేటి నుండి డిసెంబర్ 26 వరకు జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి అవసరమయ్యే బియ్యాన్ని పసూర గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బతి వెంకట రవికుమార్ వారి సోదరులు వితరణగా అందజేశారు. తొలి రోజు మాలదారులకు అన్నదానాన్ని ప్రముఖ వైద్యులు సనుగుల విజయ శ్రీనివాస్ దంపతులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు స్వామివారి ఆలయంలో 17 వ వార్షిక మండల పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నవంబర్ 27వ తేదీ నుండి డిసెంబర్ 4 వరకు స్వామివారి ఉత్సవాలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, డాక్టర్ వాసిరెడ్డి సతీష్, ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువాది ధర్మారావు, చల్వాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు కోన దామోదర్ రావు, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, వలిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, మైనీడి జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల గుండెల్లో దశరథుడు..నిరుపేదల పాలిట నిరుపేదల

# గుండెల్లో స్థానం సుస్థిరం చేసుకున్న జర్పుల దశరథుడు

- కుమారుడి పేరుతో జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు
- పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన జరపుల రాధాకృష్ణుడి సేవలు
- మానవ సేవే.. మాధవ సేవగా భావించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
- నాలుగేళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ట్రస్టుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక్కసారి ట్రస్ట్ సేవలను గుర్తు చేసుకుందాం
- నాలుగేళ్లలో నాలుగు కోట్లు ఖర్చు పేదలకు సేవ చేయడమే ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం- చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్









**కల్వకుర్తి,నవభూమి కల్వకుర్తి (ప్రతినిధి):-** జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నాలుగేళ్ల క్రితం ఒకరితో మొదలైన సేవ.. నేడు వేలాది సంఖ్యకు చేరింది. ఊరు వాడ పల్లె పట్నం అనే తేడా లేకుండా పేద ప్రజలకు ఆపదవస్తే ఆదుకోవడానికి ముందు వరుసలో నిలుస్తుంది. ట్రస్ట్ ప్రారంభమైన నాలుగేళ్లలో నాలుగు కోట్ల రూపాయలతో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేసిన సేవా కార్యక్రమానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఇంతకు ఈ ట్రస్ట్ చేసిన ఒక్కొక్క సేవ కార్యక్రమం దానికి చేసిన ఖర్చులను పూర్తిగా మనం కూడా తెలుసుకుందాం !

**మొదటి విడత కరోనా కాలంలో ట్రస్ట్ సేవలు**

జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఈ పేరు వింటే చాలు పేద ప్రజల గుండెల్లో కొండంత బలం చేకూరుతుంది. తమకు ఆపద వస్తే ఆదుకోవడానికి, తమ కుటుంబానికి కనీసం ధైర్యం చెప్పడానికి ఒక ట్రస్ట్ ఉందనేది పేద ప్రజల ప్రగాఢ నమ్మకం. బడుగు బలహీన వర్గాల కోసం ట్రస్ట్ చేసిన సేవలు అన్ని ఇన్ని కావు. 2019 -2020 సంవత్సరంలో కరోన మహమ్మారి దేశాన్ని గడగడలాడించింది. దీనితో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించి పోవడం జరిగింది. దేశవ్యాప్తంగా పూర్తిగా లాక్ డౌన్ నడుస్తున్న సమయంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రజలకు తాను ఉన్నానని భరోసాను కల్పించింది. కడ్తాల్ మండలంలోని 4200 డ్రైవర్ కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 10 కిలోలా సన్న బియ్యం కిలో కందిపప్పు నిత్యవసర సరుకులతో పాటు శానిటైజర్ డెటాల్ సోంప్ మాస్కులకు 42 లక్షల రూపాయలు ఖర్చు చేసి డ్రైవర్ కుటుంబాలను ఆదుకోవడం జరిగింది.

**రెండో విడత కరోనాలో ట్రస్ట్ సేవలు**

రెండో విడత కరోనాలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేసిన సేవలు అంతా కాదు. ఇంత కాదు మండలంలో కరోనా పాజిటివ్ అని తెలిసి ఇళ్లలో నుంచి బయటికి రాని సమయంలో తన ప్రాణం సైతం లెక్కచేయకుండా వేల మంది పేషెంట్లకు ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నేరుగా పేషంట్ల ఇండ్లలోకివెళ్ళి వారిని పరామర్శించి, వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఎంబిబిఎస్ డాక్టర్ల సలహాతో వారికి కరోనా మెడిసిన్ కిట్లు, శానిటైజర్, మాస్కులు,డెటాల్ సబ్బులు వాటితోపాటు 10 కిలోల సన్న బియ్యం కిలో కందిపప్పు ఒక ట్రే కోడిగుడ్లు వాటితోపాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. దానికిగాను 20 లక్షల రూపాయలుట్రస్టు ఖర్చు చేయడం జరిగింది.

**కరోనా మహమ్మారిపై ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రచార రథం**

కడ్తాల్ మండల ప్రజలు కరోనా మహమ్మారి బారిన పడకుండా కరోనాపై పూర్తి అవగాహన కల్పించేందుకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కరోనా పై అవగాహన ప్రచార రథాన్ని ప్రారంభించింది. మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో మూడు నెలలపాటు రోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా ప్రచార రథం తిరిగి ప్రజలకు కరోనా మహమ్మారిపై అవగాహన కల్పించడం జరిగింది. దీనికిగాను ట్రస్ట్ దాదాపుగా రెండు లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

**ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ సేవలు**

బడుగు బలహీన వర్గాల వారు వైద్యానికి నోచుకోలేని పరిస్థితిని గమనించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వారి కోసం కడ్తాల్ మండల కేంద్రంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో జనరల్ చెకప్ తో పాటు కంటి తదితర వ్యాధులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే పోలీస్ సిబ్బంది ఆశ వర్కర్లకు చేస్తున్న సేవలను గుర్తించి వారికి శానిటైజర్ మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. సామాన్యుడికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో దాదాపుగా మూడున్నర లక్షల రూపాయలు ట్రస్ట్ ద్వారా ఖర్చు చేయడం జరిగింది

**ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు**

అంతేకాదు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందించడం జరిగింది. గ్రామీణ క్రీడాకారులకు విదేశాల్లో



ఆడే అవకాశం వచ్చినా ఆర్థిక ఇబ్బందుల వల్ల విదేశాలకు వెళ్లలేని క్రీడాకారులను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం ద్వారా విదేశాలకు పంపించడం జరిగింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పోలీస్ మరియు పొలిటికల్ లీడర్స్ ఆడడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతిరోజు పని ఒత్తిడి నుంచి ఒక్కరోజైనా వారికి విముక్తి కల్పించాలని ఉద్దేశంతో ట్రస్ట్ తీసుకున్న నిర్ణయానికి అనేక ప్రశంసలు అందాయి. దీనితోపాటు పండుగల సందర్భాల్లో గ్రామాల్లో నిర్వహించేటువంటి ఆటల పోటీలకు అనేక రకాల కిట్లను ట్రస్ట్ అందించడం జరిగింది.

**ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇల్లు కూలిపోయిన నిరుపేదలకు ఆర్థిక సాయం**

వర్షాకాలం వస్తే చాలు గ్రామీణ ప్రాంతాల్లో పూరి గుడిసెల్లో ఉండే ప్రజలు బెంబేలెత్తిపోతుంటారు పాత ఇళ్లల్లో అధిక వర్షానికి, అకాల వర్షానికి పాత ఇల్లు కుప్పకూలిపోతుంటాయి. అలా ఇల్లు కూలిపోయి రోడ్డునపడ్డ కుటుంబాలను ఆదుకోవడానికి ట్రస్ట్ ముందు వరుసలో నిలబడింది. ఇప్పటికే కడ్తాల్ మండలంలో దాదాపుగా 100 కు పైగా ఇల్లు కూలిపోయిన బాధితులకు ఆర్థిక సాయం అందించడం జరిగింది. దానికి తోడు మండలంలోని ముదివెన్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి గుర్తించి పది లక్షల రూపాయల తో ట్రస్టు ఇల్లు నిర్మాణం చేపట్టింది. అకాల వర్షాలకు పిడుగుపాటుకు గురై పశువులు మేకలు గొర్రెలు చనిపోతే ఆ బాధిత రైతు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించి తానున్నానే భరోసాను కల్పిస్తుంది ట్రస్ట్.

**ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణాలకు ఆర్థిక సాయం**

మండలంలోని పలు గ్రామపంచాయతీలకు తండాలకు అనేక దేవాలయాల నిర్మాణాల కోసం ఇప్పటివరకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 30 లక్షల రూపాయల విరాళాలను అందించింది దానికి తోడు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కుల సంఘాల కమిటీ హాల్ నిర్మాణాల కోసం 20 లక్షల రూపాయలను ట్రస్ట్ ద్వారా విరాళాలు అందించింది. దానికి తోడు ప్రభుత్వ ఆసుపత్రికి మరియు మహిళా సంఘాలకు ఫ్యాన్లు కుర్చీలు ట్రస్టు ద్వారా అందించింది.

**ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు విద్యాదానం**

విద్యా అందరి సమాన హక్కు అని, నిరుపేద విద్యార్థులు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేని విద్యార్థులను గుర్తించి వారి విద్యకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తుంది విదేశాల్లో చదువుకునే అవకాశం వచ్చినా ఆర్థిక పరిస్థితి వల్ల అక్కడికి పోలిని విద్యార్థులకు ఆర్థిక సాయం అందించింది. అలాగే ఆల్ ఇండియాలో స్టేట్ లెవెల్ ర్యాంకులు సంపాదించ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తుంది నిరుపేద కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు సంపాదించిన యువకులకు ట్రస్టు సన్మానించి ప్రోత్సాహకాలు అందిస్తుంది. ఇప్పటివరకు దానికిగాను దాదాపుగా 30 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు పాఠశాలలో ప్రార్థన చేసే సమయంలో స్పీకర్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను గమనించి వారికి స్పీకర్లు ట్రస్టు కొనివ్వడం జరిగింది. నోట్ బుక్స్ లు కొనుక్కో లేని పరిస్థితిలో ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారికి నోట్ బుక్స్ లు పంపిణీ చేయడం జరిగింది

**పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం, పట్టుచీర**

పేదింటి ఆడపిల్లకు పెళ్లి చేయడమే భారంగా మారుతున్న ఈ రోజుల్లో జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆడపడుచు వివాహానికి 20 ఒక్క వేల రూపాయలతో పాటు మేనమామ కట్నం కింద ఒక పట్టు చీరను ట్రస్టు ద్వారా అందిస్తుంది

**ట్రస్టు ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం**

జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కర్తాల్ మండలంలోని 24 గ్రామపంచాయతీలో ఏ కారణం చేత మరణించిన పేద కుటుంబానికి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున దాదాపుగా నాలుగు సంవత్సరాల కాలంలో వేలమంది కుటుంబాలకు గాను కోటి రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

**ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యఅన్నదానం**

అలాగే మండల కేంద్రానికి నిత్యం ఏదో ఒక పని మీద వచ్చేటువంటి వివిధ గ్రామపంచాయతీల రైతుల కోసం పేదవారి కోసం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టింది ట్రస్ట్ ఇప్పటికి నిత్య అన్నదాన కార్యక్రమం విజయవంతంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలో అడుగుపెడుతుంది దీనికిగాను ప్రతినెల 150,000 రూపాయలు చొప్పున ఖర్చు పెడుతుంది.

**ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ**

జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధులను దృష్టిలో పెట్టుకొని చలికాలంలో వారికి చేదోడు వాదోడుగా ఉండడం కోసం దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. దీనికోసం మండలంలోని 24 గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి మూడు లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

**ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాలయాలకు విరాళాలు** దేవాలయాల్లోని బ్రహ్మోత్సవాలకు వివిధ కార్యక్రమాలకు దేవాలయాల్లోని అన్నదాన కార్యక్రమాలకు ఇప్పటివరకు 10 లక్షల రూపాయలు విరాళంగా అందించింది జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్.ఇలా చెప్పుకుంటూ పోతే ఇంతింతై వరుడింతై అన్నట్టు ఒక్కరితో మొదలుపెట్టినటువంటి సేవా కార్యక్రమం నేడు మండలంలోని వేలాదిమందికి లబ్ధి చేరుకుంటుంది. నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే మండలంలోని అర్హులైనటువంటి లబ్ధిదారుల కోసం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసిందంటే ట్రస్టు ఎంత పటిష్టంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలకు ఇన్ని సేవలు చేస్తున్నటువంటి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసి ప్రజలకు అండదండగా నిలవాలని మనం కూడా కోరుకుందాం!.